వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

విలేకరులు కావలెను

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను

సంపుటి : 2 | సంచిక : 279 | శనివారం 11 మే 2024 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri

మన మ్యాన్ ఆర్డ్

- కాకలు తీరిన కేసీఆర్‌ను మట్టికరిపించి తెలంగాణ పాలన పగ్గాలు అందుకున్న నేత.
- నేషనల్ వైడ్‌గా ఇప్పటికే తన ఇంపాక్ట్‌ను చూపిస్తున్నారు.
- నిజానికి రేవంత్ రెడ్డి విపక్షంలో ఉన్నప్పుడే అప్పుడు అధికార పార్టీగా బీఆర్ఎస్‌ను నేలకు దించారు.
- తాను ఏం చెప్పాలనుకుంటున్నారో ప్రజల్లోకి ఈజీగా తీసుకెళ్లే వ్యూహం

హైదరాబాద్

రేవంత్ రెడ్డి.. ఇంట్రడక్షన్ అవసరం లేని వ్యక్తి. కాకలు తీరిన కేసీఆర్‌ను మట్టికరిపించి తెలంగాణ పాలన పగ్గాలు అందుకున్న నేత. ఇప్పుడు తన ఫోకస్ బీజేపీపై పెట్టారు. నేషనల్ వైడ్‌గా ఇప్పటికే తన ఇంపాక్ట్‌ను చూపిస్తున్నారు. రిజర్వేషన్ల అంశంతో ఏకంగా ప్రధాని మోడీనే దిగొచ్చేలా చేస్తున్నారు రేవంత్ రెడ్డి. నిజానికి రేవంత్ రెడ్డి విపక్షంలో ఉన్నప్పుడే అప్పుడు అధికార పార్టీగా బీఆర్ఎస్‌ను నేలకు దించారు. ఇప్పుడు అధికారంలో ఉన్నారు.. అందులోనూ పీసీసీ చీఫ్ కూడా ఆయనే.. మరి ఆయన ఆధ్వర్యంలో జరుగబోయే లోక్‌సభ ఎన్నికలు అంటే మామూలుగా -మిగతా3లో

బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం పేరిట లూటీ చేసింది

- కాళేశ్వరం విచారణకు కాంగ్రెస్ ముందుకు రావడం లేదు
- మహబూబ్‌నగర్ ప్రాంతానికి కృష్ణా, తుంగభద్ర నదుల ఆశీర్వాదం ఉంది
- ఈ ప్రాంతానికి సాగునీటి ప్రాజెక్టుల కోసం వేల కోట్లు ఇచ్చినప్పటికీ సద్వినియోగం కాలేదు
- నారాయణ పేట జిల్లాలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోడీ
- మోదీ గ్యారంటీ అంటే దేశ భద్రత, అభివృద్ధికి గ్యారంటీ
- అభివృద్ధికి లక్షల కోట్లు నిధులిచ్చామని వెల్లడి
- అయినా పాలమూరు వెనుకబడిన ప్రాంతంగానే ఉందని ఆవేదన

మహబూబ్‌నగర్

బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం పేరిట లూటీ చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ కూడా బిఆర్ఎస్ దారిలోనే లూటీ చేస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ విమర్శించారు. కాళేశ్వరం విచారణకు -మిగతా3లో

చివరి గంటలు



- ప్రచారానికి మిగిలింది ఇక కొన్ని గంటలే..?
- ప్రచారంతో హోరెత్తుతున్న ప్రాంతాలు
- ఈ గంటల వ్యవధిలో అన్ని పార్టీల నాయకులు తమ ప్రచారాన్ని మరింత ఉధృతం
- ప్రధాన పార్టీల అభ్యర్థులు వివిధ వాహనాలను ఏర్పాటు చేసుకొని డీజే మోతలతో వివిధ రకాల పాటలను ప్రచారం
- ఆయా పార్టీల నాయకత్వం రోజుకు రెండేసి నియోజకవర్గాలను చుట్టేస్తూ బలమైన వర్గాలే లక్ష్యంగా హామీలు

హైదరాబాద్

పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి మిగిలింది ఇక కొన్ని గంటలే..? ఈ నెల 13వ తేదీన లోక్‌సభ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల ప్రచా రం 11వ తేదీ సాయంత్రం ఐదు గంటలతో ముగియనుంది. ఈ గంటల వ్యవధిలో అన్ని పార్టీల నాయకులు తమ ప్రచారాన్ని మరింత ఉధృతం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి గ్రామం, పట్టణం మైకులతో హోరెత్తుతోంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు వివిధ వాహనాలను ఏర్పాటు చేసుకొని డీజే మోతలతో వివిధ రకాల పాటలను ప్రచారం చేస్తున్నారు. ప్రతి గ్రామం, మున్సిపాలిటీల్లో తిరుగుతూ ప్రజలకు పాటల ద్వారా అభివృద్ధిని వివరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మూడు ప్రధాన పార్టీలు బహిరంగ సభలు, రోడ్ షోలతో హోరెత్తిస్తున్నాయి. -మిగతా3లో

బీజాపూర్‌లో భారీ ఎన్‌కౌంటర్..

- ఐదుగురు నక్సలైట్లు మృత్యువాత
- ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు
- ఐదుగురు నక్సలైట్ల మృతదేహాలు లభ్యం
- సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని వెల్లడించిన ఛత్తీస్‌గఢ్ పోలీసులు

బీజేపీ వస్తే పార్లమెంటరీ

డేమక్రసి ఉండదు

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.
- బీజేపీ పాలనలో నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయి
- గతంలో ఏ ప్రధాని కూడా మోదీలా దిగిజారి మాట్లాడలేదు
- ఆర్థిక విధానల్లో బీజేపీ పూర్తిగా విఫలమైంది
- బీజేపీ పాలనలో దేశంలో నిత్యావసర ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు

కేజ్రీవాల్‌కు సుప్రీంలో ఊరట

- మధ్యంతర బెయిల్ మంజూరు
- ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్ ను మార్చి 21న అరెస్ట్ చేసిన ఈడీ
- సుప్రీంకోర్టులో న్యాయ పోరాటం చేస్తున్న కేజ్రీవాల్
- నేడు కేజ్రీవాల్ కు ఊరట కలిగిస్తూ మధ్యంతర బెయిల్ ఇచ్చిన సుప్రీంకోర్టు

కాంగ్రెస్‌ను చూసి బీజేపీ భయపెడుతుంది

- హిందువుల ఆస్తులు ముస్లిం లకు ఎలా పంచుతారు
- రాహుల్ గాంధీకి అదానీ, అంబానీ డబ్బులిస్తే మీరేం చేస్తున్నారు?: మల్లికార్జున ఖర్గే ప్రశ్న
- కాంగ్రెస్ పార్టీని చూసి మోదీ, అమిత్ షా భయపడుతున్నారని వ్యాఖ్య
- కాంగ్రెస్ పోటీనే కాదని పదేపదే విమర్శలు చేస్తున్నారని మండిపాటు
- ఎన్నికల కోడ్ కారణంగా తెలంగాణలో కొన్ని హామీలు అమలు చేయలేకపోయామని వెల్లడి

కేజ్రీవాల్‌కు సుప్రీంలో ఊరట

న్యూఢిల్లీ : ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ఊరట లభించింది. సుప్రీంకోర్టు నేడు కేజ్రీవాల్ కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జూన్ 1 వరకు ఈ మధ్యంతర బెయిల్ వర్తిస్తుందని, తిరిగి జూన్ 2న లొంగిపోవాల్సి ఉంటుందని తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కాం ఆరోపణలపై కేజ్రీవాల్ ను ఈడీ మార్చి 21న అరెస్ట్ చేసింది. కోర్టు కేజ్రీవాల్ కు జ్యుడిషియల్ రిమాండ్ విధించడంతో ఆయనను తీహార్ జైలుకు తరలించారు. ఆ తర్వాత కస్టడీ పొడిగించారు. ఈ నేపథ్యంలో, నేడు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడం ఆయనకు పెద్ద ఊరట అని చెప్పాలి.

లిక్కర్ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన అరవింద్ కేజ్రీవాల్‌కి ఊరట లభించింది. సుప్రీంకోర్టు ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జూన్ 1 వ తేదీ వరకూ బెయిల్ కొనసాగనుంది. అరవింద్ కేజ్రీవాల్ తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలంటూ సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్త విచారించారు. ఈ మేరకు బెయిల్ మంజూరు చేస్తున్నట్టు తీర్పునిచ్చారు. జూన్ 2న మళ్లీ లొంగిపోవాలని ఆదేశాలు జారీ చేసింది. జూన్ 5వ తేదీ వరకూ బెయిల్ ఇవ్వాలని కేజ్రీవాల్ తరపున న్యాయవాది

కోరినా జూన్ 1వ తేదీ వరకు మాత్రమే కోర్టు అనుమతినిచ్చింది. లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రచారం చేసేందుకు బెయిల్ ఇవ్వాలని కేజ్రీవాల్ కోరారు. అయితే...ఈడీ మాత్రం అందుకు అంగీకరించలేదు. ప్రచారం చేసే ప్రాథమిక హక్కు లేదని స్పష్టం చేసింది. కేజ్రీవాల్ పిటిషన్‌ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. కానీ..కోర్టు మాత్రం ఆయనకు బెయిల్ మంజూరు చేయడం ఆసక్తికరంగా మారింది.

ఇదే సమయంలో బెయిల్‌పై కొన్ని కండీషన్స్ విధించింది కోర్టు. అంతకు ముందు అరెస్ట్ అయిన సంజయ్ సింగ్‌కి మధ్యంతర బెయిల్ మంజూరు చేసినప్పుడు ఓ కండీషన్స్ అయితే ఉన్నాయో..అవే కొనసాగుతాయని స్పష్టం చేసింది. గతేడాది అక్టోబర్‌లో అరెస్ట్ అయిన సంజయ్ సింగ్ ఆర్నెల్ల పాటు జైల్లో ఉన్నారు. ఆ తరవాత ఆయనకు బెయిల్ ఇచ్చింది కోర్టు. రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు అనుమతినిచ్చింది. పార్టీ కోసం ప్రచారం చేసేందుకూ అంగీకరించింది. ఇప్పుడు అరవింద్ కేజ్రీవాల్ కూడా ఇదే విధంగా ప్రచారం చేసేందుకు పర్మిషన్ లభించనుంది.అయితే...కేజ్రీవాల్ తరపున వాదించిన అభిషేక్ మను సింఘ్వీ జూన్ 4వ తేదీ వరకూ బెయిల్ మంజూరు చేయాలని కోర్టుకి విజ్ఞప్తి చేశారు. అందుకు కోర్టు అంగీకరించలేదు. అనుమతినివ్వకపోవడానికి గల కారణాన్నీ వివరించింది. జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు విడుదలవుతాయి. జూన్ 1న చివరి ఫేజ్ ఎన్నికలు ముగిసిపోతాయి. అయితే...ఈ ఎన్నికలకు 48 గంటల ముందే ప్రచారం నిలిపివేస్తారు. అలాంటప్పుడు జూన్ 4వ తేదీ వరకూ బెయిల్ మంజూరు చేయడమెందుకు అని ప్రశ్నించింది. ఈ మేరకు జూన్ 1వ తేదీ వరకు మాత్రమే బెయిల్ ఇస్తున్నట్టు వెల్లడించింది. కేజ్రీవాల్‌కి బెయిల్ దక్కడంపై ఆప్ కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు.

సొంత అన్నపై పోరాడడం ఇష్టంలేక తెలంగాణలో పార్టీ ఏర్పాటు

ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలంగాణ రాజకీయాల్లోకి ప్రవేశించి వైఎస్సార్‌టీపీ పార్టీని స్థాపించిన నేపథ్యాన్ని ఆమె భర్త బ్రదర్ అనిల్ కుమార్ వెల్లడించారు. షర్మిల గతంలోనూ రాజకీయాల్లో ఉన్నారని, వైఎస్ జగన్ కోసం 3,200 కిలోమీటర్ల భారీ పాదయాత్ర చేశారని, అయితే ఆ సమయంలో పార్టీ పెట్టే ఆలోచన ఆమెకు లేదని వెల్లడించారు. 2020లో ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ బెంగళూరులోని తమ ఇంటికి వచ్చి షర్మిలను కలిశారని, తెలంగాణకు వచ్చి కచ్చితంగా పని చేయాలని సూచించారని వెల్లడించారు. 'తెలంగాణ వాళ్లు బాధపడొద్దు.. నా చెల్లెల్ని పంపిస్తానని గతంలో జగన్ అన్నారు' అంటూ ప్రశాంత్ కిశోర్ గుర్తుచేశారని వివరించారు. అయితే వెళ్లి అన్నని అడగండి అని షర్మిల సమాధానం ఇచ్చారని చెప్పారు.

" ప్రశాంత్ కిశోర్ వెళ్లి జగన్‌ను అడిగితే నో నో.. పార్టీ పెట్టొద్దని చెప్పారట. తెలంగాణలో కేసీఆర్, మేమూ పార్టనర్స్ అయ్యాం అని అన్నారట. ఆమె తెలంగాణ రాజకీయాల్లోకి వస్తే మిమ్మల్ని కేసీఆర్ ఇబ్బంది పెడతాడని జగన్ చెప్పారట. అక్కడితో షర్మిల కూడా ఈ విషయాన్ని పట్టించుకోలేదు. ఆ తర్వాత జగన్, షర్మిల మధ్య చాలా విభేదాలు మొదలయ్యాయి. షర్మిలను నిర్లక్ష్యం చేయడం జగన్ మొదలుపెట్టారు. అదే సమయంలో పార్టీ పెట్టొచ్చు కదా అని చాలామంది షర్మిలను అడిగారంట. అయితే ఒక రోజు షర్మిల

ప్రత్యేకంగా ప్రార్థన చేసుకున్నారు. నేను తెలంగాణ రాజకీయాల్లోకి ప్రవేశించాలనుకుంటే ఏదైనా ఒక సంకేతం ఇవ్వండి దేవుడా అని ప్రార్థించారు" "సుమారు రెండు నెలల తర్వాత ప్రశాంత్ కిశోరే మళ్లీ మా ఇంటికి వచ్చారు. ఫోన్ చేసి మా ఇంటికి వచ్చారు. మీరు తెలంగాణ రాజకీయాల్లోకి రావాలని షర్మిలతో చెప్పారు. ఆ సమయంలో కూడా మా అన్న వద్దన్నాడు కదా తెలంగాణ రాజకీయాల్లోకి రాను అని షర్మిల చెప్పారు. కానీ మీరు కచ్చితంగా ఈ సమయంలో తెలంగాణ రాజకీయాల్లోకి రావాలని ప్రశాంత్ కిశోర్ అన్నారు. ఇప్పుడు మిమ్మల్ని వదిలేస్తే ఎలా అన్నారు. తెలంగాణ రాజకీయాల్లో అడుగుపెట్టాలని షర్మిల అప్పుడే నిర్ణయించుకున్నారు. సొంత అన్నయ్యపై పోరాడడం ఇష్టం లేకనే ఆమె తెలంగాణను ఎంచుకున్నారు" అని బ్రదర్ అనిల్ కుమార్ వివరించారు. ఒక ప్రముఖ యూట్యూబ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో బ్రదర్ అనిల్ కుమార్ ఈ విషయాలను వెల్లడించారు. ఇక వైఎస్సార్‌టీపీ ద్వారా తెలంగాణలో మంచి నాయకులను తయారు చేయాలనే అజెండాతో షర్మిల పనిచేశారని, మంచి పాలన తీసుకురావాలని ఆమె కోరుకున్నారని బ్రదర్ అనిల్ చెప్పారు. కేసీఆర్‌ను ఓడించాలనే లక్ష్యంతో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె పోటీ చేయలేదని, పోటీ చేస్తే కేసీఆర్ గెలిచే అవకాశం ఉంటుంది కాబట్టి వెనక్కి తగ్గారని వివరించారు. వైఎస్సార్‌టీపీని నమ్ముకున్నవారిని ఎవరినీ వదిలివేయలేదని, నాయకులకు మంచి స్థానం కల్పించాలని కాంగ్రెస్ అధిష్ఠానంతో విలీన సమయంలో షర్మిల మాట్లాడారని వెల్లడించారు. అయితే రాజకీయ నాయకులు షర్మిలకు వ్యతిరేకంగా మాట్లాడించారని ఆయన చెప్పారు. రాష్ట్రానికి మంచి నాయకులు కావాల న్నారు. రాజకీయ నాయకులు స్వలాభం కోసం పనిచేస్తారని, అయితే నాయకుడు తమదైన ముద్రవేస్తారని ఆయన వ్యాఖ్యానించారు. షర్మిలను రాజకీయాల్లోకి పంపిస్తానని దేవుడు చెప్పారని పేర్కొన్నారు. ఏ సామర్థ్యం ఉన్న వ్యక్తులు ఆయా రంగాల్లో రాణిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు.

అవినీతి ఎక్కడున్నా ఉపేక్షించను

తెలంగాణలో ఈసారి అత్యధిక స్థానాలు గెలుస్తామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆయన ఎన్టీవీ ముఖాముఖిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ఎక్కువ సీట్లే గెలుస్తుందని భావిస్తున్నానని పేర్కొన్నారు. పదేళ్ళ బీఆర్ఎస్‌పై ఉన్న కోపం కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో బెనిఫిట్ అయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా కొన్నిరోజుల్లోనే ప్రజావిశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్ మాట వినిపిస్తోందని.... డబుల్ ఆర్ ట్యాక్స్ విని తాను ఆశ్చర్యపోయానన్నారు. ప్రచారంలో ఆర్ఆర్ ట్యాక్స్ ఉందని తాను చెప్పానని... కానీ ఎవరి పేరూ పేర్కొనలేదన్నారు. కానీ కొంతమంది ఆర్ఆర్ అంటే తమనే అని ఎందుకు అనుకుంటున్నారో తనకు అర్థం కావడం లేదన్నారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమే అన్నారు.

మాదిగ సామాజిక వర్గం ఎంతో వెనుకబడి ఉంది

తెలంగాణ విజన్ గురించి మాట్లాడుతూ... తెలంగాణలో మాదిగ సామాజిక వర్గం ఎంతో వెనుకబడి ఉందని ప్రధాని మోదీ అన్నారు. న్యాయం చేసేందుకే తాను వారి పక్షాన నిలబడ్డానన్నారు. బంజారాలు కూడా ఎంతో వెనుకబడి ఉన్నారని... చిన్న చిన్న ప్రయోజనాలు కూడా పొందలేకపోతున్నారన్నారు. అణగారిన వర్గాలను పైకి తేవడానికి తమ వద్ద ప్రణాళిక ఉందన్నారు. కాంగ్రెస్ పాలనపై అతి తక్కువ సమయంలోనే నిరాశ, నిస్పృహ ఏర్పడిందన్నారు. బీఆర్ఎస్‌పై కోపంతో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే వాళ్లు మాత్రం మేమే రాజులం... ప్రజలకు ఏమీ చేయమన్నట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రజావిశ్వాసాన్ని కోల్పోయిందన్నారు.

అవినీతి ఎక్కడున్నా ఉపేక్షించను

ఆర్ఆర్ ట్యాక్స్, లిక్కర్ స్కాం... ఇలా అవినీతి ఏ రాష్ట్రంలో ఉన్నా తాను ఉపేక్షించేది లేదన్నారు. అవినీతిపై నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. ఇదీ తన కమిట్మెంట్ అని స్పష్టం చేశారు. అవినీతి తమ హక్కు అని కొందరు భావిస్తున్నారని... అందుకే అక్రమాలు చేసిన వారు బెయిల్ కూడా పొందడం లేదన్నారు. తాను పార్టీ పేరు చెప్పదలుచుకోలేదని... ఇప్పుడు అలాంటి పార్టీ మనుగడ ఎంత వరకు ఉంటుందో చెప్పలేనన్నారు. అవినీతితో ప్రపంచాన్ని కొనగలమని కొంతమంది భావిస్తున్నారని మండిపడ్డారు.

కుటుంబ పాలన టాలెంట్‌ను దెబ్బతీస్తుంది

కుటుంబ పాలన మన దేశ నైపుణ్యాన్ని, టాలెంటును దెబ్బతీస్తుందని మోదీ అన్నారు. ఆశ్చర్యమేమంటే యూపీలో సమాజ్ వాది పార్టీ యాదవ సామాజిక వర్గానికి టిక్కెట్లు ఇచ్చిందని... కానీ అందరూ వారి కుటుంబ సభ్యులేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ మధ్యప్రదేశ్‌లో తాము ఎక్కువ జనాభా ఉన్న యాదవ సామాజిక వర్గానికి సీఎం పదవి ఇచ్చామన్నారు. కుటుంబ పాలన వల్ల నైపుణ్యం బయటకు రాదన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో కుటుంబ పాలనతో జరిగింది ఇదే అన్నారు. తాము అవినీతి వైద్యుడిని అరెస్ట్ చేస్తే ఎవరూ నోరు మెదపరని... కానీ అవినీతి నాయకుడిని అరెస్ట్ చేస్తే మాత్రం విమర్శిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు.

నేను నిమిత్తమాత్రుడిని....

అయోధ్య బాలరాముడిని రెండుసార్లు దర్శించుకున్నట్లు చెప్పారు. అక్కడ భక్తిలో మునిగిపోయానన్నారు. తన మనసులో ఎప్పుడూ 140 కోట్లమంది ప్రజలు ఉంటారని... వాళ్ల సంక్షేమే తన మనసులో మెదులుతుందన్నారు. రాముడి దర్శనం కోసం ఇప్పుడు లక్షలమంది వస్తున్నారని... వాళ్లందరినీ నియంత్రించడం కష్టంగా మారుతోందన్నారు. తాను చేసిందేమీ లేదని... అసలు చేయడానికేమీ లేదన్నారు. అంతా దేవుడి దయతోనే సాధ్యమవుతోందన్నారు. ప్రజలు కూడా ఈశ్వరుడి స్వరూపాలేనని... ప్రజల కోరిక, ఆకాంక్ష బలంగా మారినప్పుడు వాళ్లకు ఒక కొత్త వెలుగు, కొత్త సామర్థ్యం కనిపిస్తాయన్నారు. తాను మాత్రం నిమిత్తమాత్రుడినే అన్నారు. బహుశా గంగామాత తనను కాశీకి రప్పించి ఉంటుందన్నారు. రామాలయ నిర్మాణం సమయంలో 11 రోజులు నిష్ఠతో ఉన్నట్లు చెప్పారు. టూరిజాన్ని అభివృద్ధి చేయాలంటే ఇతర నమూనాలు చూడాలన్నారు. తనకు గుజరాత్ అనుభవం ఉందన్నారు. ప్రపంచానికి పరిచయం చేసేందుకు మన దేశంలో చాలా ఉన్నాయని తెలిపారు. ఉదాహరణకు జీ20 సదస్సు జరిగినప్పుడు ఒక్కో దేశం నుంచి 300 సభ్యులు వచ్చారని... వారు దేశంలోని వివిధ ప్రాంతాలను చూశారన్నారు. వైవిధ్యాన్ని చూశారన్నారు. రంగు... రుచి... వాసన చూశారన్నారు. అప్పటి వరకు వారికి ఈ అనుభవం తెలియదన్నారు. 140 కోట్ల మంది మార్కెట్ భాషలో చెప్పాలంటే ఇది మంచి అవకాశమన్నారు. తాము అధికారంలోకి వచ్చాక అనేక సంస్కరణలు చేపట్టామన్నారు.

ఎన్టీఆర్ ఉన్నప్పటి నుంచే టీడీపీ తమకు మిత్రపక్షమన్న మోదీ

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత ప్రభుత్వం మళ్లీ గెలుస్తుందని తాను అనుకోవడం లేదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. జగన్ ఎప్పుడూ తమ ప్రత్యర్థిగానే కొట్లాడామని స్పష్టం చేశారు. ఆయన ఎప్పుడూ తమకు మిత్రపక్షం కాదన్నారు. పార్లమెంట్‌లో అంశాలవారీగా మద్దతును ప్రకటించారని వెల్లడించారు.

శుక్రవారం ఆయన ఎన్టీవీ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... జగన్ ఓ రాష్ట్రానికి ముఖ్యమంత్రి... నేను దేశ ప్రధానిని... కాబట్టి రాజకీయాలకు అతీతంగా ఏ రాష్ట్రమైనా తాము తోడ్పాటును అందిస్తామన్నారు. ఏపీకి కూడా అలాగే కేంద్రం తరపున తోడ్పాటు తమ బాధ్యత అన్నారు. దేశంలో ప్రతి రాష్ట్రానికి తోడ్పాటు అందిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక పరిస్థితి బాగాలేదన్నారు. ఈ ప్రభావం కిందిస్థాయి నుంచి కనిపిస్తోందన్నారు. టీడీపీ తమ పాతమిత్రుడేనని మోదీ అన్నారు. గతంలో ఆ పార్టీతో తమకు పొత్తు ఉందని గుర్తు చేశారు. జనాల మద్దతుతో ఏపీలో ఎన్డీయే సర్కార్ వస్తుందని భావిస్తున్నానన్నారు. ఎన్డీయే కూటమి ఎంపీ సీట్లు కూడా ఎక్కువ సంఖ్యలో గెలుచుకుంటుందనే నమ్మకం తనకు ఉందన్నారు.

టీడీపీ, జనసేనతో వెళ్లడంపై ప్రధాని మోదీ స్పందిస్తూ... వీలైనన్ని పొత్తులు తమ పార్టీ మూల సిద్ధాంతమన్నారు. మాకు (పార్టీకి) అహంకారం లేదన్నారు. బీజేపీ చాలా పెద్ద పార్టీ... కాబట్టి మీతో మాకేంటి అనే భావన ఎవరి పట్లా లేదన్నారు. జాతీయ పార్టీలు ప్రాంతీయ పార్టీలను గౌరవించాలన్నారు. వాళ్ల అవసరాలను గుర్తించాలన్నారు. గుజరాత్ వంటి రాష్ట్రాల్లో బీజేపీ ప్రాబల్యం ఎక్కువ అని... అక్కడ ప్రాంతీయ పార్టీల అవసరం లేదన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు అందుకు భిన్నమైనవన్నారు. ఎన్టీఆర్ కాలం నుంచే తాము టీడీపీతో కలిసి ఉన్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడానికి అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. ఏవైతో పాలసీలు రూపొందించారో అవి అవినీతికి దారితీసినవి కూడా ఉన్నాయన్నారు. ఆంధ్రాలో లిక్కర్, ఇసుక మాఫియా, తెలంగాణలో భూమాఫియా అని ప్రస్తావించారు. ప్రజల కోసం పని చేసే ఆలోచన ఉంటే ఇంప్లిమెంట్ చేయడం చాలా తేలిక అన్నారు. కానీ తెలుగు రాష్ట్రాల్లో షార్ట్ కట్ గేమ్ నడుస్తోందని మండిపడ్డారు.

ఇండియా కూటమిలో విచిత్ర పరిస్థితి నెలకొంది

మూడో దశ పోలింగ్‌తోనే ఇండియా కూటమి ఓటమిని అర్థం చేసుకుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. శుక్రవారం నాడు ఆయన ఎన్టీవీ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... బీజేపీపై దేశ ప్రజలకు పూర్తి విశ్వాసం కనిపిస్తోందన్నారు. తాను గత రెండు లోక్ సభ ఎన్నికలను చూశానని... చాలామంది ప్రజలు రాజకీయ కార్యకలాపాల్లో భాగస్వామ్యం కాలేదన్నారు. కానీ ఇప్పుడు అందరూ ఉత్సాహంతో పాలుపంచుకుంటున్నట్లు తెలిపారు. గతంలో కంటే ఎక్కువమందిలో దేశమంటే భక్తి, సమాజమంటే ప్రేమ కనిపిస్తోందని పేర్కొన్నారు. తమ గెలుపు ఖాయమన్నారు. ఇండియా కూటమిలో విచిత్ర పరిస్థితి నెలకొందన్నారు. ఇండియా కూటమిలోని కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు కేరళలో ప్రత్యర్థులుగా పోటీ చేస్తున్నాయని గుర్తు చేశారు. దీంతో కూటమి ప్రచారం అగమ్యగోచరంగా మారిందన్నారు. ఈసారి కాంగ్రెస్ పరిస్థితి గతంలో కంటే దారుణంగా ఉంటుందని జోస్యం చెప్పారు. కూటమి నాయకులు ఓసారి ఈసీకి ఫిర్యాదు చేస్తారని... మరోసారి ఈవీఎంలపై సందేహాలు వ్యక్తం చేస్తారని ఎద్దేవా చేశారు. వారి తీరు చూస్తుంటే వారికి ప్రజల వద్దకు వెళ్లే బలమే కనిపించడం లేదన్నారు. ఓడిపోయేవారు అనేక కారణాలు వెతుకుతారని... అందుకే ఈవీఎంలు, ఈసీని తప్పుబడుతారని ఇండియా కూటమికి చురక అంటించారు. అవసరమైతే జనాన్ని కూడా వారు తప్పుపడతారని వ్యాఖ్యానించారు.

బీజాపూర్‌లో భారీ ఎన్‌కౌంటర్..

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో శుక్రవారం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఐదుగురు నక్సలైట్లు మృత్యువాతపడ్డారు. జిల్లాలోని పిడియా గ్రామ సమీపంలోని అటవీప్రాంతంలో భద్రతా బలగాలు, నక్సల్స్ మధ్య ఎదురుకాల్పులు జరిగాయని ఛత్తీస్‌గఢ్ పోలీసులు ప్రకటించారు. భద్రతా బలగాలు యాంటి నక్సల్స్ ఆపరేషన్ కోసం వెళ్లిన సమయంలో ఈ ఎదురు కాల్పులు జరిగాయని వివరించారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుందని సీనియర్ పోలీసు అధికారి ఒకరు వివరించారు. ఎన్‌కౌంటర్ స్థలంలో ఇప్పటివరకు ఐదుగురు నక్సలైట్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని, భద్రతా సిబ్బంది సురక్షితంగా ఉన్నారని వెల్లడించారు. ఎన్‌కౌంటర్ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని తెలిపారు. కాగా ఛత్తీస్‌గఢ్‌లో కొన్ని నెలలుగా నక్సలైట్ల ఏరివేత ఆపరేషన్ల సంఖ్య పెరిగింది. పలు ఎన్‌కౌంటర్‌లలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు మరణించారు. నక్సల్స్ పునరావాస కార్యక్రమం 'పునా నార్కోమ్' స్ఫూర్తితో చాలామంది నక్సలైట్లు లొంగిపోయారు. కాగా రాష్ట్రంలోని కంకేర్ జిల్లాలో ఏప్రిల్ 16న జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ఏకంగా 29 మంది నక్సలైట్లను భద్రతా బలగాలు హతమార్చిన విషయం తెలిసిందే.

చెత్త కుప్పలో ఓటరు ఐడీలు.. విచారణకు ఆదేశం

ముంబై, మే 10: దేశంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ వివిధ దశల్లో జరుగుతున్నాయి. అలాంటి వేళ చెత్త కుప్పలో.. కుప్పగా పడి ఉన్న ఓటర్ ఐడీలను స్థానికులు గుర్తించారు. ఈ విషయాన్ని వెంటనే జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో ఉన్నతాధికారి.. ఆ ఓటర్ ఐడీలను స్వాధీనం చేసుకొని.. సీజ్ చేశారు. ఈ ఘటన మహారాష్ట్రలోని జాల్నా జిల్లాలో శుక్రవారం చోటు చేసుకుంది. చెత్త కుప్పలో ఓటర్ ఐడీల అంశంపై విచారణకు ఆదేశించామని జిల్లా కలెక్టర్ కృష్ణకాంత్ పంచాల్ వెల్లడించారు. అయితే ఈ ఓటర్ ఐడీలన్నీ పాతవి.. గడువు ముగిసిన ఓటరు ఐడీ కార్డులుగా గుర్తించామన్నారు. దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు. అయితే ఈ ఓటర్ ఐడీ అడ్రస్ గల చిరునామా ఆధారంగా దర్యాప్తు చేస్తామని వివరించారు. ఇక సదరు ఓటర్లకు కొత్త ఓటర్ ఐడీ కార్డులను ఎన్నికల సంఘం జారీ చేసిందని తెలిపారు. ఈ ఓటర్ ఐడీలు ఇక్కడ పడవేయడం వెనుక ఏదైనా ఉద్దేశ్యం ఉందా? వీటిని ఎక్కడ నుంచి తీసుకు వచ్చారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కృష్ణకాంత్ వివరించారు. మరోవైపు మహారాష్ట్రలోని పలు లోక్‌సభ స్థానాలకు నాలుగో విడతలో.. అంటే మే 13వ తేదీన పోలింగ్ జరగనుంది. అలాంటి వేళ.. ఈ ఓటర్ ఐడీ కార్డులు ఇలా చెత్త కుప్పలో స్థానికులు గుర్తించడం పట్ల సర్వత్రా భిన్నాభిప్రాయలు వ్యక్తమవుతున్నట్లు సమాచారం.

వాళ్లెంత ఆడిపోసుకున్నా శక్తిమాత అనుగ్రహమే నన్ను కాపాడుతోంది: మోదీ



నందూర్బార్: మొఘల్ రాజు ఔరంగజేబ్‌తో తనను పోలుస్తూ శివసేన నేత సంజయ్ రౌత్ చేసిన వ్యాఖ్యలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఘాటుగా స్పందించారు. ఎవరెంతగా ఆడిపోసుకున్నా శక్తిమాత అనుగ్రహం తనకు రక్షణ కవచంలా నిలుస్తోందని అన్నారు. "సజీవంగా ఉన్నా, మరణాంతరం సైతం నన్ను ఎవరూ పాతిపెట్టలేరు" అని మహారాష్ట్రలోని నందూర్బార్‌లో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ వ్యాఖ్యానించారు.

సంజయ్ రౌత్ ఏమన్నారు?

సంజయ్ రౌత్ ఇంతకుముందు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీపై 'ఔరంగజేబ్' వ్యాఖ్యలు చేశారు. ఔరంగజేబ్ గుజరాత్‌లో పుట్టారని, మోదీ, అమిత్‌షా ఇద్దరూ కూడా గుజరాత్ నుంచే వచ్చారని, ఔరంగజేబ్‌లా వ్యవహరిస్తున్నారని అన్నారు. "చరిత్ర చూస్తే నరేంద్ర మోదీ గ్రామం నుంచే ఔరంగజేబ్ పుట్టాడు. అహ్మదాబాద్ పక్కనే ఉన్న దహోద్ గ్రామంలో ఔరంగజేబ్ పుట్టారు. గుజరాత్‌లో పుట్టినందునే వాళ్లు (మోదీ, అమిత్‌షా) ఔరంగజేబ్‌లా వ్యవహరిస్తున్నారు. కానీ, చరిత్ర గుర్తుకు తెచ్చుకుంటే మహారాష్ట్రలో గడ్డపైనే ఔరంగజేబ్‌ను పూడ్చిపెట్టారు. మహారాష్ట్రను పట్టుకునేందుకు ఔరంగజేబ్ 27 ఏళ్ల పాటు యుద్ధం చేశాడు. చివరికి ఆయనను మహారాష్ట్రలోనే పూడ్చిపెట్టారు. నరేంద్ర మోదీ హు ఆర్ యూ?" అని సంజయ్ రౌత్ ప్రశ్నించారు.

తిప్పికొట్టిన మోదీ..

సంజయ్ రౌత్ వ్యాఖ్యలను మోదీ తిప్పికొడుతూ, బుజ్జగింపు రాజకీయాల కోసమే విపక్షాలు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నాయని అన్నారు. శివసేన (యూబీటీ)ను 'నకిలీ శివసేన'గా ఆయన అభివర్ణించారు. "నకిలీ శివసేన నన్ను సజీవంగా పూడ్చిపెడతామంటోంది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ 'మోదీ తేరి కబ్రా ఖుదేగి' అంటోంది. బుజ్జగింపు రాజకీయాల కోసమే వాళ్లు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇదంతా చూస్తే బాలాసాహెబ్ ఠాకరే ఆత్మ ఎంతగా క్షోభిస్తోందోననే బాధ కలుగుతోంది" అని మోదీ అన్నారు. 1993 ముంబై పేలుళ్ల నిందితుడు ఇక్బాల్ ముసా అలియాస్ బాబా చౌహాన్‌ను వాయవ్య ముంబై అభ్యర్థి అమోల్ కీర్తికర్ తరఫున ప్రచారానికి శివసేన యూబీటీ వాడుకుంటోందని ఆయన ఆక్షేపించారు. కాగా, లోక్‌సభ ఎన్నికల నాలుగో విడత పోలింగ్ మే 13న జరుగనుంది. జూన్ 4న ఫలితాలు వెలువడతాయి.

వన్ మ్యాన్ ఆర్మీ...

-మొదటి పేజి తరువాయి

ఉండదు కదా.. ప్రస్తుతం అదే జరుగుతుంది.. పక్కా వ్యూహంతో ఆయన ఎన్నికల్లో ముందుకు వెళుతున్నారు. బీజేపీ వైఫల్యాలలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సక్సెస్ అవుతున్నారు. దానికి బెస్ట్ ఎగ్జాంపుల్ గాడిద గుడ్డు కాన్సెప్ట్..విన్నారుగా.. కాస్త ఫన్నీగా ఉన్నా.. తాను ఏం చెప్పాలనుకుంటున్నారో ప్రజల్లోకి ఈజీగా తీసుకెళ్లే వ్యూహం ఇది. గాడిద గుడ్డు పెడుతుందా? పెట్టదు కదా.. ఇదేంత నిజమో.. బీజేపీకి తెలంగాణను అభివృద్ధి చేసింది కూడా అంతే నిజం అంటున్నారు రేవంత్..ఇక మరికొన్ని విషయాల్లో సూటిగా నేరుగా.. కుండబద్ధలు కొట్టేస్తున్నారు రేవంత్ రెడ్డి. దీనికి బెస్ట్ ఎగ్జాంపుల్ రిజర్వేషన్ల అంశం. నిజానికి కాంగ్రెస్ కేంద్ర పెద్ద పెద్దల కంటే.. రిజర్వేషన్ల విషయంలో బీజేపీని నిలదీసింది మాత్రం రేవంత్ రెడ్డే అనే చెప్పాలి. ఆయన ఇస్తున్న స్పీచ్‌ల్లో బీజేపీ గెలిస్తే రిజర్వేషన్లు రద్దు అవుతాయి.అనే అంశం తప్పక ఉంటుంది. ఆయన చేసే విమర్శలు, ఆరోపణలకు రాష్ట్ర నేతలు ఇచ్చే సమాధానాలు ఏ మాత్రం సరిపోవడం లేదు. ఎందుకంటే ఆయన పక్కా ఆధారాలతో మాట్లాడుతున్నారు. గతంలో బీజేపీ ఏం చేసిందో పర్ఫెక్ట్‌గా డాక్యుమెం?టస్‌తో చూపిస్తున్నారు. దీంతో బీజేపీ నేతల గొంతుల్లో పచ్చి వెలక్కాయ పడ్డట్టగా తయారైంది పరిస్థితి. రేవంత్ చేస్తున్న విమర్శలకు ఇప్పుడు ప్రధాని మోడీ ఏకంగా సమాధానాలు చెప్పుకుంటున్నారు. ఎట్ ది సేమ్ టైమ్.. ఏకంగా రేవంత్‌ను టార్గెట్ చేస్తూ విమర్శలు చేస్తున్నారు.దీన్ని బట్టి చూస్తే బీజేపీ పెద్దల దృష్టి.. రేవంత్‌ను కంట్రోల్ చేయడంపై పెట్టినట్టు కనిపిస్తోంది. రేవంత్ పేరు ఎత్తకుండా ఆయనను విమర్శలు చేస్తున్నారు ప్రధాని. కానీ రేవంత్ టార్గెట్ మాత్రం ప్రస్తుతం క్లియర్‌గా ఉంది. అది తెలంగాణలో 14 ఎంపీ సీట్లు గెలవడం.మరి ఈ టార్గెట్‌ను రీచ్ అవ్వాలంటే ఏం చేయాలి? పార్టీని బలపరచాలి.. ప్రత్యర్థిని దెబ్బతీయాలి. ప్రజల్లో నమ్మకం పెంచుకోవాలి. ఇప్పుడీవన్నీ చేస్తోంది కాంగ్రెస్ పార్టీ.. వచ్చిన మూడు నెలల్లో చేసింది చెబుతున్నారు.రాబోయే రోజుల్లో చేసేదేంటో చెబుతున్నారు. ఎట్ ది సేమ్ టైమ్.. ప్రధాన ప్రత్యర్థిగా బీజేపీపై నిప్పులు చెరుగుతున్నారు. ఎన్నికల ప్రచారంలో వన్ మ్యాన్ ఆర్మీగా దూసుకుపోతున్నారు రేవంత్ రెడ్డి.. అటు ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ తరపున ప్రచారం నిర్వహిస్తున్నారు. గాంధీ కుటుంబ పెద్దల తరపున ప్రచారం చేస్తున్నారు. అదే రోజు మళ్లీ రాష్ట్రంలో రోడ్ షోలు, ర్యాలీలు, కార్నర్ మీటింగ్‌లు, బహిరంగసభలు నిర్వహిస్తున్నారు. మొత్తానికి రాష్ట్రాన్ని సుడిగాలితా చుట్టేస్తూ ప్రచారాన్ని జోరుగా నిర్వహిస్తున్నారు.సీఎంగా సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు రేవంత్ రెడ్డి.. అదే సమయంలో పార్టీ అధ్యక్షుడిగా చేరికలు, పార్టీ బలోపేతం, ప్రచారంపై ఫోకస్ చేస్తున్నారు. మొత్తంగా ఆల్‌రౌండర్‌గా అన్ని తానై ముందుకు దూసుకెళ్తున్నారు రేవంత్.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పనైపోయింది అన్న సీన్ నుంచి.. తెలంగాణ అంటేనే కాంగ్రెస్ పార్టీ అనే రేంజ్‌కు తీసుకొచ్చారు రేవంత్ రెడ్డి.. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ ఎత్తులకు పైఎత్తులు వేసిన రేవంత్ రెడ్డి.. లోక్‌సభ ఎన్నికల టైమ్‌లో మరింత ఉత్సాహంతో దూసుకుపోతున్నారు.

చివరి గంటలు

-మొదటి పేజి తరువాయి

ఆయా పార్టీల నాయకత్వం రోజుకు రెండేసి నియోజకవర్గాలను చుట్టేస్తూ బలమైన వర్గాలే లక్ష్యంగా హామీలు గుప్పిస్తున్నాయి. మరోపక్క గడువులోగా అధిష్టాన పెద్దలతో బహిరంగ సభల నిర్వహణ ద్వారా ఓటర్లను తమ వైపు తిప్పుకొనే వ్యూహాలను అన్ని పార్టీలు అమలు చేస్తున్నాయి.ఇప్పటికే కాంగ్రెస్, బి జెపి, బిఆర్ఎస్ అధినేతలు అన్ని జిల్లాలో పర్యటిస్తూ ప్రచారాన్ని ఉధృతం చేయగా, గడువు దగ్గర పడుతుండటంతో ప్ర ధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులు తమ ప్రచారంతో హోరెత్తిస్తున్నారు.ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయే వరకూ నిత్యం సమావేశాలతో బిజీబిజీగా ఉంటున్నారు.నిత్యం ఓటర్లను కలవడానికి అభ్యర్థులు ఉదయం నుంచే తిరుగుతున్నారు. ఎండలు మండుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామాలు, పట్టణాల్లో ద్వితీయ శ్రేణి నాయకులతో ప్రచారం చేయిస్తున్నారు. అలాగే రాత్రి సమయాల్లో మున్సిపాలిటీల్లో ని ప్రధాన కూడళ్లలో కార్నర్ మీటింగ్‌లు పెడుతూ అభ్యర్థు లు ఓట్లను అభ్యర్థిస్తున్నారు.ఇప్పటికే జిల్లాలో ప్రధాని నరేంద్రమోడీ, సిఎం రేవంత్‌రెడ్డి, మాజీ సిఎం కెసిఆర్ వారివారి పార్టీల అభ్యర్థులకు మద్ధతుగాపలుసార్లు ప్రచారం నిర్వహించారు. సమయం దగ్గరపడిన కొద్ది అభ్యర్థులందరూ ప్రజాక్షేత్రంలోనే ఉంటున్నారు. పలు నియోజకవర్గాల్లో ద్వితీయ శ్రేణి నాయకులు సైతం ప్రచారంలో పాల్గొనడం విశేషం. ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10గంటల వరకు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓటర్లను కలుస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి తమకు మద్ధతు ఇవ్వాలని వారు కోరుతున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి గతంలో వారు చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజల మద్ధతు కూడగట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి పార్టీ ఈ నాలుగు నెలల్లో అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. బిజెపి అభ్యర్థి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ ప్రజల్లోకి వెళ్తున్నారు. ప్రతి పార్టీ కార్యకర్తలు, నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేయడంతోపాటు, తమకే ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తుండడం విశేషం. ఒకరిని మించి ఒకరు ప్రచారం చేస్తూ ప్రతి నిమిషం ప్రజల్లోనే గడుపుతూ అభ్యర్థులు ప్రజా క్షేత్రంలో ఉంటున్నారు.ఎండలతో ఉష్ణోగ్రతలు పెరిగి సభలు, ప్రచార కార్యక్రమాలకు ఇబ్బందిగా మారడంతో సభలు, సమావేశాలకు జనసమీకరణ, నిర్వహణ అభ్యర్థులకు కష్టతరంగా మారింది. ఇన్ని రోజులుగా ఉదయం వేళల్లో ప్రాంగణాల్లో సభలను అభ్యర్థులు నిర్వహించుకుంటూ వచ్చారు. ప్రచారానికి గడువు దగ్గర పడుతుండటంతో సాయంత్రం రోడ్ షోలు నిర్వహిస్తున్నారు. చీకటి పడ్డాక ప్రచార సమయం ముగిసే వరకు అభ్యర్థులు గ్రామాల్లో పర్యటిస్తున్నారు. గడువు దగ్గరపడే కొద్దీ ఎండను దృష్టిలో పెట్టుకొని ఉదయాన్నే రోజువారి ప్రణాళిక మేరకు ఆయా గ్రామాలకు వెళ్లి ఉపాధి కూలీలు, రైతులను కలుస్తున్నారు.ఓటర్లపై ప్రభావం చూపే అంశాలపై దృష్టి పెట్టాయి. బలాన్ని పెంచుకొనే క్రమంలో ఇతర పార్టీల్లో అసంతృప్తులకు గాలం వేస్తూ చేరికలను ప్రోత్సహిస్తున్నాయి. బలమైన సామాజికవర్గాల్లో పెద్ద మనుషులను మూడు పార్టీల అభ్యర్థులు కలుస్తూ అంతర్గత సమావేశాలు నిర్వహిస్తున్నారు.

బీజేపీ వస్తే పార్లమెంటరీ డేమక్రసి ఉండదు

హైదరాబాద్ : జర్నలిస్ట్ లకు వెల్ఫేర్,ఇళ్ల స్థలాలు,సెక్యూరిటీ కల్పించే బాధ్యత మా ప్రభుత్వం ది. పార్లమెంట్ వ్యవస్థను మోడీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. . స్వాతంత్రం వచ్చిన నాటి నుండి పార్లమెంట్ లో ఎక్కువ మంది ఎంపీ లని సస్పెండ్ చేసింది బీజేపీ ప్రభుత్వం.బిల్లుల మీద కనీసం చర్చ కూడా చేయరు. బనానా రిపబ్లిక్. మరొక సారి మోడీ ప్రధాని అయితే పాకిస్థాన్, రష్యా,నార్త్ కొరియా లాగా దేశం తయారు అవుతుంది. ఈడీ , సీబీఐ, ఇన్కమ్ ట్యాక్స్ కేస్ లు ప్రతిపక్ష పార్టీల నేతల మీద పెడతారు. మరొక సారి బీజేపీ వస్తే పార్లమెంటరీ డేమక్రసి ఉండదని అన్నారు. మోడీ ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదు. మోడీ ప్రభుత్వం ఎంఎస్పీ కి చట్ట బద్ధత కల్పిస్తామని చెప్పారు ఇప్పటి వరకు ఇవ్వలేదు. తెలంగాణ లో కేంద్ర ప్రభుత్వ స్కీం కింద ఒక్క ఇళ్లు కూడాకట్టలేదని అన్నారు. అగ్నివీర్ దేశ రక్షణకు మంచిది కాదు. ప్రధాన మంత్రి గా మోడీ దిగజారి మాట్లాడుతున్నారు. దేశాన్ని ఎలా విభజించాలనీ బీజేపీ ఆలోచన చేస్తుంది. బీజేపీ

తెలంగాణ లో ఓటు అడిగే నైతిక హక్కు లేదు. పార్లమెంట్ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ ఉండదు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు సున్నా సీట్లు వస్తాయి. బీఆర్ఎస్ త్వరలోనే వీఆర్ఎస్ తీసుకుంటుంది. ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ ప్రభుత్వం ప్రయివేట్ దళారిలకు అమ్మింది.ఇరిగేషన్ ను సర్వ నాశనం చేసింది కెసీఆర్.కాళేశ్వరం విషయం లో జరిగిన తప్పులకు కెసీఆర్ జనాలకు క్షమాపణ చెప్పాలని అన్నారు.

నల్ల చట్టాలు తీసుకొచ్చారని ఆగ్రహం

గతంలో ఏ ప్రధాని కూడా మోదీలా దిగిజారి మాట్లాడలేదు. ఆర్థిక విధానల్లో బీజేపీ పూర్తిగా విఫలమైందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఫైర్ అయ్యారు. బీజేపీ పాలనలో దేశంలో నిత్యావసర ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 70 ఏండ్లలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం 40 శాతానికి పెరిగిందన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పిన బీజేపీ రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా నల్ల చట్టాలు తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఉద్యమిస్తే తప్పా వాటిని రద్దు చేయలేదన్నారు. కేంద్రంలో 30 లక్షల ఉద్యోగాలు ఉంటే భర్తీ చేయడలం లేదని ఆరోపించారు. అగ్నివీర్ పథకం దేశ సంరక్షణకు ప్రమాదకరమన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

రాహుల్ గాంధీ మీటింగ్ తుస్సుమంది...

రేవంత్ రెడ్డి వెళ్లి బతిమాలినా ఎవరూ రాలేదు

సరూర్ నగర్ మీటింగ్‌లో 30వేల కుర్చీలు వేసి కూలర్లు పెడితే 3 వేల మంది రాలేదన్న హరీశ్ రావు

అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాహుల్, ప్రియాంకలు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్న

కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని వ్యాఖ్య

నిన్న సరూర్‌నగర్‌లో నిర్వహించిన రాహుల్ గాంధీ మీటింగ్ తుస్సుమందని.. 30 వేల కుర్చీలు వేసి కూలర్లు పెడితే పట్టుమని మూడు వేలమంది కూడా రాలేదని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్డు మీదకి పోయి లోపలకు రమ్మని బ్రతిమిలాడినా ఎవరూ రాలేదన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో పార్టీ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌కు మద్దతుగా ఆయన ఈ రోజు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ... గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రియాంకగాంధీ, రాహుల్ గాంధీలు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? అని ప్రశ్నించారు. ప్రియాంకగాంధీ హుస్నాబాద్ వచ్చినప్పుడు కాంగ్రెస్ గెలిస్తే మెడికల్ కాలేజీ ఇస్తామని చెప్పారని, రాహుల్ గాంధీ వచ్చి మహిళల ఖాతాల్లో రూ.2500 వేస్తామని చెప్పారని గుర్తు చేశారు. కానీ ఆ హామీలు నెరవేరలేదని, వారు అబద్దాల గాంధీలుగా

మారారని ఎద్దేవాచేశారు. కాంగ్రెస్ నేతలు అన్నివర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని చెప్పారని, ఐదు నెలలు అవుతున్నా దిక్కులేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రివర్స్ గేర్‌లో నడుస్తోందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో నిరంతర విద్యుత్ ఇస్తే, ఇప్పుడు కరెంట్ పోతోందన్నారు. రైతులు, నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కల్యాణ లక్ష్మి చెక్కు బౌన్స్ అయిందని.. తులం బంగారం తుస్సుమందని చురక అంటించారు. హామీలను గాలికి వదిలేశారన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, రూ.15 వేల రైతుబంధు, ధాన్యానికి రూ.500 బోనస్ రాలేదన్నారు.

బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం పేరిట లూటీ చేసింది

-మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ ముందుకు రావడం లేదని,కాంగ్రెస్ పార్టీ రాకుమారుడు ఎన్నికలు రాగానే విద్వేష విషం చిమ్ముతున్నారన్నారు. కాంగ్రెస్ రాకుమారుడి రాజగురువు మనల్ని రంగు ఆధారంగా విభజిస్తున్నారని, శరీర రంగును బట్టి మనం ఆఫ్రికన్లు అనిమాట్లాడుతున్నారన్నారు. జోగులాంబ తల్లి పాదాలకు నమస్కరిస్తున్నానని, పాలమూరు సోదర, సోదరీమణులకు ప్రధాని నరేంద్ర మోడీ హృదయ పూర్వక నమస్కారాలు తెలిపారు. నారాయణ పేట జిల్లాలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోడీ ప్రసంగించారు. మహబూబ్‌నగర్ ప్రాంతానికి కృష్ణా, తుంగభద్ర నదుల ఆశీర్వాదం ఉందని, ఈ ప్రాంతానికి సాగునీటి ప్రాజెక్టుల కోసం వేల కోట్లు ఇచ్చినప్పటికీ సద్వినియోగం కాలేదని, దీంతో పాలమూరు ప్రజలు వలస పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ నేతలు పాలమూరు ప్రాంతాన్ని తమ స్వార్థానికి వాడుకున్నారని దుయ్యబట్టారు. మోడీ గ్యారంటీ అంటే అభివృద్ధి, దేశ భద్రత, విశ్వవేదికపై భారత గౌరవానికి గ్యారంటీ అని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికలు దేశ భవిష్యత్‌కు నిర్ధారించే ఎన్నికలు అని, గత పదేళ్లలో తెలంగాణకు రూ. లక్షల కోట్లు ఇచ్చామని, కేంద్రం ఇచ్చిన నిధులు అవినీతి ఎటిఎంలోకి వెళ్లాయని, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటుందని నరేంద్ర మోడీ ధ్వజమెత్తారు. ఆర్ఆర్ ట్యాక్స్ విషయంలో తాను ఎవరి పేరు చెప్పలేదని, కానీ సిఎం రేవంత్ రెడ్డి స్పందించటం చూస్తే ఆర్ఆర్ ట్యాక్స్ ఎవరు వసూలు చేస్తున్నారో అర్థమవుతోందని చురకలంటించారు. సమాజంలో విషం నింపేందుకు కూటమి నేతలు ప్రయత్నిస్తున్నారన్నారు. కాంగ్రెస్‌కు హిందువులు, హిందువుల పండుగలు అంటే ఇష్టం లేదని, తాను గుడికి వెళ్తే కూడా దేశ వ్యతిరేకమైన పని అని విమర్శిస్తున్నారని, దేశంలో హిందువులను ద్వితీయ శ్రేణి పౌరులుగా చేయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని నరేంద్ర మోడీ ధ్వజమెత్తారు. మతపరమైన రిజర్వేషన్లకు అంబేద్కర్ కూడా వ్యతిరేకమేనని, కులాల పేరిట, మతాల పేరిట దేశాన్ని విభజించాలని కాంగ్రెస్ చూస్తోందని దుయ్యబట్టారు.

తెలంగాణ అభివృద్ధికి
లక్షల కోట్లు నిధులిచ్చామని వెల్లడి

మోదీ గ్యారంటీ అంటే దేశ భద్రత, సామాజిక భద్రతకు, అభివృద్ధికి గ్యారంటీ అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. మోదీ గ్యారంటీ అంటే ప్రపంచంలో భారత్ గౌరవం పెంపొందించేందుకు, మూడు కోట్ల పేదలకు ఇళ్లు నిర్మించేందుకు ఇస్తున్న గ్యారంటీ మోదీ గ్యారంటీ అని తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లాలోని మహబూబ్ నగర్ లో ఆయన ఎన్నికల ప్రచార సభలో పాల్గొని మాట్లాడారు. తన పదేళ్ల పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని దేశంతో పాటు తెలంగాణ కూడా అభివృద్ధి చెందాలని కొన్ని లక్షల కోట్ల రూపాయలను నిధులుగా ఇచ్చామని ప్రధాని తెలిపారు. అయితే పాలకుల అవినీతి వల్ల ఆ డబ్బుల్ని బీఆర్ఎస్ నేతలు నొక్కేశారని ప్రధాని మోదీ మండిపడ్డారు. అనేక హామీలిచ్చి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, అయితే ప్రభుత్వం ఏర్పాటు చేశాక ప్రజలకిచ్చిన హామీలను గాలికొదిలేశారని విమర్శించారు. రాష్ట్రంలో మార్పుకోసం బీఆర్ ఎస్ ను గద్దె దించి కాంగ్రెస్ కు పట్టం కట్టారని అయితే కాంగ్రెస్ పార్టీ కూడా బీఆర్ ఎస్ కు జిరాక్స్ కాపీలా ఉందని ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్‌ను చూసి బీజేపీ భయపెడుతుంది

హైదరాబాద్ : రాహుల్ గాంధీకి అదానీ, అంబానీలు డబ్బులు ఇచ్చారని ప్రధాని మోదీ విమర్శలు చేస్తున్నారని, అదే నిజమైతే సీబీఐ, ఈడీ, ఐటీ ఏం చేస్తున్నాయని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని చూసి ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలు భయపడుతున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ తమకు అసలు పోటీనే కాదని కొంతమంది పదేపదే విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. నల్లధనం వెలికితీస్తానని ప్రగల్భాలు పలికి దానిని నెరవేర్చలేదన్నారు. నల్లధనం ప్రయోజనాలను తన మిత్రులకే అందించారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఇచ్చిన ఎన్నో హామీలను అమలు చేశామన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా కొన్నింటిని అమలు చేయలేకపోయినట్లు చెప్పారు. రైతుబంధు నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లిస్తామన్నారు. బీజేపీ చేసిన అభివృద్ధి గురించి చెప్పుకొని ఓట్లు అడగడం లేదని, తమ పార్టీపై నిందలు మోపడం ద్వారా ఓట్లు అడుగుతోందని విమర్శించారు. అధిక విడతల్లో ఎన్నికల నిర్వహణ వల్ల ఎవరికీ ఉపయోగం లేదని విమర్శించారు. అయితే ఎన్నికల కమిషన్ విధానాల మేరకు అందరూ నడుచుకోవాల్సిందే అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాము..ఎన్నికల కోడ్ రాకపోతే మరి కొన్ని అమలు చేసే వాళ్ళము.ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే మిగతా పథకాలు అమలు చేస్తాముని ఏఐసిసి ఛీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. వర్షాల తో నష్ట పోయిన రైతులను మేము ఆదుకుంటాము. బీజేపీ వాళ్ళు ఎన్నికల మేనిఫెస్టో మీద మాట్లాడడం లేదు.. పది ఏండ్ల లో బీజేపీ చేసిన అభివృద్ధి పనుల మీద ఓటు లు అడగడం లేదు. కేవలం కాంగ్రెస్ ను విమర్శిస్తున్నారు..కాంగ్రెస్ ను చూసి బీజేపీ భయపెడుతుంది. మోడీ కేవలం మంగళ సూత్రాలు,ముస్లిం రిజర్వేషన్ల గురించి మాత్రమే మాట్లాడుతున్నారు. హిందువుల ఆస్తులు ముస్లిం లకు ఎలా పంచుతారని ప్రశ్నించారు.అంబానీ అదానీ కోసం బీజేపీ పని చేస్తుంది. మోడీ ప్రధాని స్థాయి లో మాట్లాడడం లేదు.ఇందిరా గాంధీ భూ సంస్కరణలు, బ్యాంకు లు జాతీయం చేసింది..మోడీ పది ఏండ్ల లో చేసిన అభివృద్ధి మీద చర్చ చేయడం లేదు. ఇండియా కూటమి అదికారంలోకి రావడం తోనే కేంద్ర ప్రభుత్వం లో ఖాళీ గా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తాము.మోడీ పేద ప్రజల కోసం పని చేయడం లేదని అన్నారు. ఇండియా కూటమిఅధికారం లోకి రావడం తోనే రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పిస్తాం. ఇండియా కూటమి అధికారంలోకి రావడం తోనే దేశ వ్యాప్తంగా కుల గణన చేపడుతాము. మతాల మధ్య చిచ్చు పెట్టాలని మోడీ చూస్తున్నారు.ఐఎఎస్, ఐపిఎస్,ఐఎఫ్ఎస్ లలో ఎస్సీ ,ఎస్టీ, బీసీ లు తక్కువగా ఉన్నారు.హైదారాబాద్ ను బీజేపీ నిర్లక్ష్యం చేసింది..హైదారాబాద్, బెంగళూర్, ముంబాయి కు రావాల్సిన పెట్టుబడి దారులకు బెదిరించి గుజరాత్ కు తరలించుకు వెళ్ళారు.పువ్వులు పొద్దున పూస్తాయి సాయంత్రం వాడిపోతాయి..చెయ్యి ఎప్పుడు మీతోనే ఉంటుందని అన్నారు. మోడీ అబద్ధాలు చెపుతున్నాడు. అంబానీ అదానీ లకు పబ్లిక్ సెక్టార్ లను పంచి పెట్టాడు.రేవన్న పై కర్ణాటక ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. సిట్ రిపోర్ట్ వచ్చిన తరువాత అక్కడి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. బీజేపీ వాళ్ళు నిరాశ తో మాట్లాడుతున్నారు..ఇక్కడి ప్రభుత్వం 5 ఏండ్లు ఉంటుంది. మోడీ ,మొఘలులు ,ముస్లిం మటన్ మంగళ సూత్రాలు గురించి మాట్లాడతాడు. అభివృద్ధి గురించి మాట్లాడడు. టెంపోలో డబ్బులు వస్తుంటే సీబీఐ ఏమి చేస్తుంది. 2021 కుల గణన ఎందుకు చేయలేదు. ఖర్గే అల్లుడి పై వచ్చిన 500 కోట్ల ఆరోపణల పై స్పందిస్తూ విచారణ చేసుకుని దోషి గా తెలితే శిక్ష వేయండని అన్నారు.

సంపాదకీయం

వెనుకబడిన వర్గాలు ఇక వెనకేనా?

భారత రాజ్యాంగంలో వెనుకబడిన వర్గాలను నిర్వచించకపోవడం వలన వెనుకబడిన వర్గాలు అనే పదానికి నిర్దిష్టమైన నిర్వచనం లభించడం లేదు. కనీసం రాజ్యాంగ రచయితలైనా లేదా సామాజికవేత్తలైనా వెనుకబాటుతనాన్ని నిర్వచించకపోవడం శోచనీయాంశం. 1956లో ప్రచురించిన వెనుకబడిన వర్గాల నివేదిక ఎస్‌సిలు, ఎస్‌టిలు, బిసి లను కలిపి వెనుకబడిన వర్గాలుగా పేర్కొన్నది. సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి కోకా సుబ్బారావు నిర్వచించిన దాని ప్రకారం వెనుకబడిన వర్గం అంటే కులం, మతం, జాతి, భాష, వృత్తి తదితర ప్రాతిపదికలపై నిర్ధారించదగిన, గుర్తించదగిన వ్యక్తుల సమూహమై సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ అంశాలలో వెనుకబాటు లక్షణాలతో ఉన్నదే వెనుకబడిన వర్గం. తక్కువ అక్షరాస్యత, విద్యలేమి, పేదరికం, శ్రామిక దోపిడీ, అంటరానితనం వంటి లక్షణాలతో కూడిన సాంఘిక సమూహాలు, వర్గాలు లేదా కులాలే వెనుకబడిన వర్గాలు. సాంఘికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన వర్గాలైన కూలీలు, తెగలుకలిసి ఏర్పడిన సామాజిక వర్గమే వెనుకబడిన వర్గం. ఆర్టికల్ 15(4)- సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గం గురించి చెప్పింది. ఆర్టికల్ 16(4)- వెనుకబాటు వర్గం గురించి చెప్పి సేవా రంగాలలో వారికి సరైన ప్రాతినిధ్యం లేదని చెప్పింది. ఆర్టికల్ 45- ఉచిత నిర్బంధ విద్య గురించి చెప్పింది. ఆర్టికల్ 46- ఎస్‌సిలు, ఎస్‌టిలు అంతర్భాగంగా బలహీన వర్గాల అందరినీ కలుపుకొని వెనుకబడిన వర్గాలు అవుతారని చెప్పింది. ఆర్టికల్ 340- ప్రతి రాష్ట్రం ఆ రాష్ట్రంలో నివసిస్తున్న వెనుకబడిన వర్గాల స్థితిగతులను పరిశీలించి వారి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని చెప్పింది. పైన పేర్కొన్న అభిప్రాయాలు, ఆర్టికల్స్ పరిశీలిస్తే ఎస్‌సిలు, ఎస్‌టిలు, బిసి లు కలిపి వెనుకబడిన వర్గాలుగా చెప్పవచ్చు. కానీ ఎస్‌సి, ఎస్‌టిల విషయానికి వచ్చేసరికి రాజ్యాంగం వారికి రాజ్యాంగ రక్షణ కల్పించింది. కానీ అదే బిసిల విషయానికి వస్తే రాజ్యాంగ రక్షణ లేదు, నిర్దిష్టమైన నిర్వచనం లేదు. భారత దేశాన్ని బ్రిటిష్ వారు పరిపాలిస్తున్న సమయంలోనే కొన్ని కులాలకు రిజర్వేషన్లు ఉండేవి. కాలక్రమేణా 1882- 91 ప్రాంతంలో కొల్హాపూర్ సంస్థానాధిషుడైన ఛత్రపతి సాహు మహారాజ్ సాంఘికంగా వెనుకబడిన జాతుల ప్రజలకు మొదటిసారి రిజర్వేషన్ సౌకర్యం కల్పించాడు. 1918లో మైసూరు రాజు కృష్ణరాజ వడియార్ నల్వాడి సాంఘికంగా అణగారిన వర్గాల వారికి రిజర్వేషన్లు కల్పించాడు. కానీ దీనికి నిరసనగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య తన పదవికి రాజీనామా చేశాడు. ఆ తర్వాత 1921లో ప్రథమ జస్టిస్ పార్టీ ప్రభుత్వం మొదటి కమ్యూనల్ గవర్నమెంట్ ఆర్డర్ (జిఒ నెంబర్ 613)ని ఆమోదించి తద్వారా భారత దేశ శాసన చరిత్రలో రిజర్వేషన్లను చట్టబద్ధం చేసిన మొట్టమొదటి ఎన్నికైన ప్రభుత్వంగా చరిత్రలో నిలిచింది. ఈ విధానం అప్పటి నుండి దేశ వ్యాప్తంగా ప్రామాణికతను సంతరించుకుంది. ఆనాటి కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్- 340 అనుసరించి తేదీ 30 జనవరి 1953లో కాకా కాలేల్కర్ ఆధ్వర్యంలో వెనుకబడిన వర్గాల సామాజిక, ఆర్థిక స్థితిగతులను పరిశీలించేందుకు కమిషన్ వేసింది. ఇక్కడ వెనుకబడిన వర్గాలు అంటే ముఖ్యంగా బిసిల స్థితిగతులపై పరిశీలన. ఈ కమిషన్ 30 మార్చి 1955న వెనుకబాటుతనాన్ని నిర్ణయించేందుకు ప్రమాణాలు నిర్ణయిస్తూ నివేదిక సమర్పించింది. ఈ నివేదిక ప్రకారం హిందూ మతంలోని సాంప్రదాయక నిచ్చెన మెట్ల కులాల అమరికలో సాంఘికంగా అట్టడుగు స్థానం లో ఉండటం. ఒక కుల సముదాయంలో అంతర్భాగంగా లేదా ఆ కులంలో అభివృద్ధికి ఆమడ దూరంగా ఉండడం. ప్రభుత్వ సేవల్లో ప్రాతినిధ్యం లేకపోవడం. ఈ కొలమాన అంశాల పరంగా కాకా కాలేల్కర్ కమిషన్ 2399 సముదాయ సమూహాలను విద్యాపరంగా, సాంఘికంగా వెనుకబడినవిగా ప్రకటించింది. వీటిలో 913 సముదాయాల జనాభా 11.5 కోట్లుగా పేర్కొంది. ఎస్‌సి, ఎస్‌టిల జాబితాలు తరువాత తిరిగి ప్రకటించింది. అప్పటి దేశ జనాభా సుమారు 39,85,77,992. మిగిలిన 1486 సముదాయాల జనాభా పరిగణనలోకి తీసుకోబడలేదు. అంటే వారి జనాభా ఇంకెంత ఉంటుందో ఊహించుకోవచ్చు. నాటి నుండి నేటి వరకు బిసిల జనాభా 50 శాతానికి పైమాటే. కమిషన్ చేసిన కొన్ని సిఫారసులను పరిశీలించినట్లయితే 1961 జనాభా లెక్కలను ఆధారంగా చేసుకుని వారి జనాభా లెక్కలు తయారు చేయాలి. కానీ ఇంతవరకు కులగణన చేయకపోవడం బిసిల దౌర్భాగ్యం. బిసిలపై పాలకులకు ఉన్న కుటిలనీతికి నిదర్శనం. సిక్కు, క్రిస్టియన్, ముస్లింలలోని కొన్ని సమూహాలను ఒబిసి వర్గాలుగా గుర్తించాలి. రాజ్యాంగపరంగా చట్టపరమైన రక్షణను కల్పించే పరిపాలన వ్యవస్థ మొత్తం కులతత్వంతో (ఆధిపత్య కులాలతో) నిండిపోయింది. కనుక ఈ పరిస్థితిని వెంటనే చక్కదిద్దకపోతే దేశంలో కులవర్గాలు చెలరేగి జాతీయ సమైక్యతకు పెను విఘాతం కలుగుతుందని చెప్పింది. ఒబిసి విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వాలి. వృత్తి విద్య కళాశాలలో 70% సీట్లు కేటాయించాలి. ప్రభుత్వ ఆధ్వర్యంలోని స్థానిక సర్వీసుల్లో క్లాస్- 1 ఉద్యోగాల్లో 25%, రెండో తరగతి ఉద్యోగాల్లో 33.33%, మూడవ, నాలుగవ తరగతి ఉద్యోగాల్లో 40% ఒబిసిలకు కేటాయించాలి. వీటికి ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్లు చేర్చబడవు. అన్ని రిజర్వేషన్లు 49% దాట వద్దని కోరింది. గమనించాల్సిన విషయం ఏమిటంటే కాకా కాలేల్కర్ కమిషన్ నివేదికను కేంద్రం తోసిపుచ్చింది. ఈ నివేదికపై అప్పటి విద్యాధికా సంపన్న ఉన్నత సామాజిక వర్గాల వారు చాలా చాలా విమర్శలు చేశారు. సబ్బండ శ్రామిక వృత్తులు చేసే నిమ్నజాతి ప్రజలు మస్తు సమాజ ప్రగతి రథాన్ని నడిపిస్తున్నారు. ఈ ప్రజల బాగుకోసం రాజ్యాంగ రూపశిల్పులు సానుకూల వివక్ష (రిజర్వేషన్)ను పొందుపరిచారు. 70 సంవత్సరాల రిజర్వేషన్ చరిత్రలో అణగారినవర్గాల బతుకులు పూరి గుడిసెల్ల పూటగడవని స్థితిలోనే కొనసాగుతున్నాయి. 2015 బీహార్ ఎన్నికల సందర్భంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం చీఫ్ మోహన్ భగవత్ రిజర్వేషన్ విధానంపై సామాజిక సమీక్ష జరగాలని అన్నారు. దాని పరమార్థం ఏమిటో నేటికీ అంతుచిక్కడం లేదు. ఎందుకంటే ఈ మధ్యకాలంలో అంటే 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు, అధికార పార్టీ వారు రిజర్వేషన్లు రద్దు చేస్తారు అని ఆరోపించడం జరిగింది. ప్రతిగా మోహన్ భగవత్ మళ్లీ రిజర్వేషన్ రద్దు అనేది జరగదు అని సెలవిచ్చారు. ఎస్‌సి, ఎస్‌టిలకు జనాభా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగాలతో పాటు చట్టసభలలో సైతం రిజర్వేషన్ విధానం అమలవుతుంది. కానీ ఇప్పుడు వారి జనాభా సైతం పెరిగింది వారి రిజర్వేషన్లను కూడా సరిచేయాల్సి ఉంది. రిజర్వేషన్లు 50% దాటకూడదని సుప్రీం కోర్టు గీతగీసింది. కానీ గతంలో విపి సింగ్ ప్రభుత్వం, పివి నరసింహారావు ప్రభుత్వాలు అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు కల్పించడానికి ప్రయత్నించి విఫలమైనవి. 2019లో బిజెపి ప్రభుత్వం మాత్రం 103వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 15(6), ఆర్టికల్ 16(6) లను సవరించి అగ్రవర్ణ పేదలకు (ఎకనామికల్లీ వీకర్ సెక్షన్స్- ఇడబ్ల్యుఎస్) 10% రిజర్వేషన్లు కల్పించారు. 103వ రాజ్యాంగ సవరణ మొత్తం రిజర్వేషన్లను 59.50 శాతానికి నెట్టింది అనేది గమనార్హం. బిసిలకు కూడా రాజ్యాంగ సవరణ చేసి 50% రిజర్వేషన్ కల్పించినట్లయితే సముచితంగా ఉండేది. బిసిల విషయంలో క్రిమిలేయర్ పేరిట కాస్త అభివృద్ధి చెందిన ఎనిమిది లక్షల పైబడి ఆదాయం కలిగిన బిసి లందరికీ ఆ కొద్దిపాటి రిజర్వేషన్లు కూడా అందడం లేదు. ముఖ్య విషయం ఏమిటంటే అగ్రవర్ణ పేదలకు ఇచ్చే ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ ఆదాయ పరిమితి కూడా ఎనిమిది లక్షలు మాత్రమే. క్రిమి లేయర్ అనేది బిసిల మధ్య అనైక్యతకు దారితీస్తుంది ఎందుకంటే క్రిమిలేయర్‌లో ఉన్న బిసిలకు ఎలాంటి రిజర్వేషన్లు వర్తించవు. నాన్ క్రిమిలేయర్‌లో ఉన్న బిసిలకు మాత్రమే రిజర్వేషన్ వర్తిస్తుంది. భారత రాజ్యాంగం ప్రభుత్వాలు సంక్షేమ రాజ్యం ఏర్పడేటట్లు చూడాలని నిర్దేశిస్తుంది. అందరికీ సమాన అవకాశాలు కల్పించి ఆర్థిక, సామాజిక న్యాయం సమకూర్చాలని చెప్పింది. దేశంలో జాతీయ ప్రాముఖ్యత గల ప్రభుత్వ విద్యాసంస్థలలో, కొన్ని జాతీయ ప్రాముఖ్యమున్న సంస్థల లో నేటికీ వెనుకబడిన వర్గాలు రిజర్వేషన్లకు నోచుకోలేకపో తున్నవి. కానీ జరుగుతున్న పరిణామక్రమాన్ని పరిశీలించినట్లయితే ఆర్థిక అంతరాలే కాదు సామాజిక వెనుకబాటుతనం కూడా రోజురోజుకు పెరిగిపోతున్నది. కారణం కొందరు ఉన్నత సామాజిక వర్గాలవారు మేము ఉన్నతులమని వెనుకబడిన వర్గాలు తక్కువవారని భావిస్తున్నారు.

చారిత్రక ఘటన సిపాయిల తిరుగుబాటు

ఆధునిక భారతదేశ చరిత్రలో బ్రిటిష్ వలస పాలన, విధానాలకు వ్యతిరేకంగా జరిగిన గొప్ప చారిత్రక సంఘటనే '1857 సిపాయిల తిరుగుబాటు'. బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీ... బెంగాలు నవాబు, ఆయన ఫ్రెంచి మిత్రుల కూటమికి 1757 జూన్ 23న ప్లాసీ నిర్ణయాత్మక యుద్ధం జరగగా, తర్వాత వందేళ్లకు ఈ తిరుగు బాటు చోటు చేసుకుంది. దీనినే 'ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం', 'సిపాయిల పితూరి', 'విప్లవోద్యమం'గా చరిత్రకారులు అభివర్ణించారు. వీరసావర్కర్ తాను రచించిన గ్రంథం ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్ లో సిపాయిల తిరుగుబాటు ప్రథమ స్వాతంత్ర్య సమరమని పేర్కొనడం జరిగింది. ఉత్తర, మధ్య భారతదేశంలో బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య యుద్ధం వైఫల్యంతో ముగిసింది. 1857 మే 10 న మీరట్‌లో సిపాయిలతో మొదలైన తిరుగుబాటు, ఉత్తర గంగా మైదానంలోను, మధ్య భారతంలోనూ పౌర తిరుగు బాటుగా మారి. తూర్పు భారత దేశంలో కూడా తిరుగుబాటు విస్తరించి, ఆయా ప్రాంతాల్లో బ్రిటిషు వారి అధికారాన్ని పెద్ద ఎత్తున సవాలు చేసి, 1858 జూన్ 20 న తిరుగుబాటు దార్లను ఓడించడంతో ముగిసింది. హత్యలకు పాల్పడిన వారికి తప్ప తిరుగు బాటులో పాల్గొన్న మిగతా వారందరికీ బ్రిటిషు ప్రభుత్వం 1858 నవంబరు 1 న క్షమాభిక్ష మంజూరు చేసింది.

యుద్ధం ముగిసినట్లు ప్రకటించినది మాత్రం 1859 జూలై 8 నే. 1856 డిసెంబరులో బ్రిటిష్ పాలకులు రాయల్ ఎన్ఫీల్డ్ (పి/53 లీ ఏన్ఫిల్డ్ రైఫిల్ 557 కాలిబర్) తుపాకీని ప్రవేశ పెట్టారు. దానికి వాడే తూటాల చివరి భాగాన్ని నోటితో కొరికి ఉపయోగించాల్సి ఉండేది. ఈ తుటాల చివర ఆవు పంది కొవ్వు పూసినట్లు వదంతులు వ్యాపించాయి. ఆవు హిందువులకు పవిత్రం, పంది ముస్లింలకు నిషేధం. కాబట్టి తూటాలను కొరకడాన్ని భారతీయ సిపాయిలు నిరాకరించారు. ఈ కొత్తరకం తుపాకులు ఇంగ్లండ్ లో ఆయుధ ఫ్యాక్టరీలో తయారయ్యేవి. ఇది హిందూ, ముస్లిం సైనికులను క్రైస్తవులుగా మార్చడానికి పన్నిన కుట్రగా భావించిన సిపాయిలు తిరుగుబాటుకు పూనుకున్నారు. ఆయితే బ్రిటీష్ వారు ఆ తూటాలను మార్చామనీ, కొవ్వులను తేనె పట్టునుండి లేదా నూనె గింజల నుండి సొంతంగా తయారు చేసుకోవటాన్ని ప్రోత్సహించామని చెప్పినప్పటికీ అవి సిపాయిలకు నమ్మకాన్ని కలిగించలేక పోయాయి. 1857 మార్చినెలలో 34వ దేశీయ పదాతి దళానికి చెందిన మంగళ్ పాండే అనే సైనికుడు బ్రిటిష్ సార్జంట్ మీద దాడిచేసి ఆయన సహాయకుని గాయ పరచాడు. జనరల్ హెన్రీ మంగళ్ పాండేను మతపిచ్చి పట్టినవాడిగా భావించి, మంగళ్ పాండేను బంధించమని జమేదార్ని ఆజ్ఞాపించటం, జమేదార్, హెన్రీ ఆజ్ఞను తిరస్కరించటంతో తిరుగుబాటు ప్రారంభానికి అంకురార్పణ జరిగింది. బ్రిటీష్ వారు మంగళ్ పాండేను, జమేదారును ఏప్రిల్ 8న ఉరితీసి, దళం మొత్తాన్నీ విధులనుండి బహిష్కరించారు.

మే 10న 11వ, 20వ అశ్వదళం సమావేశమై అధికారులను ధిక్కరించి 3వ పటాలాన్ని విడిపించారు. మే 11న ఇతర భారతీయులతో కలసి సిపాయిలు ఢిల్లీ చేరుకొని చివరి మొగలు చక్రవర్తి బహదూర్ షా నివాసమైన ఎర్రకోటని ఆక్రమించి చక్రవర్తిని ఢిల్లీసుల్తాన్ గా తిరిగి అధికారాన్ని స్వీకరించాల్సిందిగా వత్తిడి చేసారు. బహదూర్ షా తొలుత అంగీకరించక పోయినా, తరువాత ఒప్పుకొని తిరుగు బాటుకు నాయకత్వాన్ని వహించాడు. 1857 మే 10న మీరట్లోని బెంగాల్ అశ్విక దళంలో కొందరు సైనికులు ఢిల్లీ వైపు రావడంతో ప్రారంభమైన తిరుగుబాటు, వేగంగా ఉత్తర భారతం మొత్తానికి విస్తరించింది. మీరట్, ఝాన్సీ, కాన్పూర్, లక్నోలు తిరుగుబాటు తలెత్తిన ముఖ్య ప్రాంతాలు. బ్రిటిష్ వారు మొదట వేగంగా స్పందించనప్పటికీ, తరువాత తీవ్రమైన బల ప్రయోగంతో తిరుగు బాటుని అణచి వేసేందుకు యత్నించారు. వారు క్రిమియన్ యుద్ధంలో పాల్గొన్న పటాలాలనీ, చైనా వెళ్ళేందుకు బయలు దేరిన ఐరోపా పటాలాలని తిరుగు బాటును అణచి వేసేందుకు వినియోగించారు. తిరుగుబాటు దారుల ప్రధాన సైన్యానికి, బ్రిటిష్ వారికీ ఢిల్లీకి దగ్గరలోని బద్-కీ-సరై లో యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో బ్రిటిష్ సైనికులు మొదట తిరుగుబాటు దారులను ఢిల్లీకి పారద్రోలి తరువాత ఢిల్లీని ఆక్రమించారు. ఢిల్లీ ఆక్రమణ జూలై 1న ప్రారంభమై ఆగస్టు 31 న పూర్తయింది. ఒకవారం పాటు అడుగడుగునా వీధిపోరాటం జరిగింది. అయితే తిరుగుబాటు దారుల మీద బ్రిటీష్ వారు విజయం సాధించి నగరాన్ని తిరిగి ఆక్రమించారు. జూన్ 20న గ్వాలియర్లో చివరి ముఖ్య పోరాటం జరిగింది. ఈ పోరాటంలో రాణీ లక్ష్మీబాయి మరణించింది. ఆయితే చెదురు ముదురు పోరాటాలు 1859 లో తిరుగుబాటు దారులను పూర్తిగా అణచివేసే వరకూ జరిగాయి. నానా సాహిబ్, రావ్ సాహిబ్ పరివారము, తాంతియా తోపే, రాణీ ఝాన్సీ లక్ష్మీబాయి, కున్వర్సింగ్, బీహారులోని రాజపుత్ర నాయకుడైన జగదీష్ పూర్, ప్రాణ్ సుఖ్ యాదవ్ మరియూ రెవారి తదితరులు బ్రిటిష్ వారిని ఎదియించారు. 1857 తిరుగుబాటు భారతదేశ చరిత్రలో ఒక ముఖ్య మలుపు. బ్రిటిషు వారు ఈస్ట్ ఇండియా కంపెనీ పరిపాలనను రద్దుచేసి విక్టోరియా రాణి పరిపాలనను ప్రవేశ పెట్టారు. భారత పాలనా వ్యవహారాలను చూసుకోవటానికి వైస్రాయిని నియమించారు. ఈవిధంగా భారత దేశం నేరుగా బ్రిటిషు పాలనలోకి రావడానికి తిరుగు బాటు కారణ భూతమయింది..

వలస పక్షుల పరిరక్షణ ఏదీ?

ప్రపంచవ్యాప్తంగా వేల రకాల పక్షి జాతులు ప్రతి ఏట మే, అక్టోబర్ మాసాల్లో సుదూర ప్రాంతాలకు వలస వెళ్లడం, చూపరులకు కనువిందు కల్పించడం అనాదిగా చూస్తున్నాం. పక్షుల వలసలకు చిత్తడి నేలలు, నీటి వనరులు ప్రధాన ఆవాస కారణంగా నిలుస్తుండటం గమనిస్తున్నాం. వలస పక్షుల పరిరక్షణకు సంబంధించిన పలు అంశాలను చర్చించేందుకు 2006 నుంచి ప్రతి ఏట మే మాసంలోని రెండవ శనివారం, అనగా 11 మే 2023 రోజున "ప్రపంచ వలస పక్షుల దినం (వరల్డ్ మైగ్రేటరీ బర్డ్స్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. ఐరాస రూపొందించిన ప్రపంచ వలస పక్షుల దినం-2024 నినాదంగా "వలస పక్షుల పరిరక్షణకు క్రిమికీటకాల ప్రాముఖ్యత (ఇంపార్టెన్స్ ఆఫ్ ఇన్సెక్ట్స్ ఫర్ మైగ్రేటరీ బర్డ్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం, వాటి ప్రాధాన్యాలను వివరించడం జరుగుతోంది. నీటి వనరులు ఇంకిపోవడం, అతి శీతల వాతావరణం, ఆహార కొరత లాంటి పలు కారణాలతో వలస పక్షులు వేల కిలోమీటర్లు ప్రయాణించి అనువైన ఎంపిక చేసుకున్న ప్రదేశాలకు చేరతాయి. భూగ్రహంపై సహజ వనరుగా అందుబాటులో ఉన్న జలమే జీవకోటికి ప్రాణాధారంగా నిలుస్తున్నది. చిత్తడి నేలలు, నదులు, కొలనులు, వాగులు వంకలు, చెరువులు, సరస్సులు, కుంటలు, కాలువలు, సముద్ర తీరాలు లాంటివి వలస పక్షులకు జీవనాధారంగా నిలుస్తున్నాయి. నీటి వనరులపై ఆధారపడి బతుకుతున్న పక్షులు జల వనరుల కొరతతో అనాదిగా వందల వేల కిలోమీటర్లు అవిశ్రాంతంగా ప్రయాణిస్తూ నిర్ధేశిత స్థానాలకు వలసలు వెళ్లడం చూస్తున్నాం. మానవ వినియోగం అతిగా పెరగడం, చెరువులను/కుంటలను అక్రమంగా ఆక్రమించడంతో నీటి కటకట ఏర్పడుతూ తాగు సాగు నీటి వనరులు ఎండిపోతున్నాయి. వలస పక్షులను పరిరక్షించడానికి, జల వనరులను కాపాడడానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని, లేని ఎడల వలస పక్షి జాతులు అంతరించే దుస్థితి రావచ్చని హెచ్చరిస్తున్నారు. ప్రపంచ పక్షి జాతిలో దాదాపు 40 శాతం పక్షి జాతులు (దాదాపు 4000 రకాలు) ఆహారం, ఆవాసం, నీటి వనరుల్ని వెతుక్కుంటూ వలసలు వెళుతున్నట్లు అంచనా వేశారు. కొన్ని రకాల పక్షి జాతులు ఏడాదికి రెండు సీజన్లలో వలసలు వెళ్ళడం గమనిస్తున్నాం. కొన్ని రకాల వలస పక్షులు దాదాపు 15,000 మైళ్ల వరకు వలసలు వెళ్ళడం, సముద్ర మట్టానికి 5.5 మైళ్ల ఎత్తులో ప్రయాణించడం గమనించారు. భారత దేశానికి వచ్చే ముఖ్య వలస పక్షుల్లో సైబేరియన్ క్రేన్, గ్రేటర్ ఫ్లెమింగో, డెమొయిసెల్లె క్రేన్, అముర్ ఫాల్కన్, బ్లూతోట్, బార్-హెడెడ్ గూస్, రోజీ స్టార్లింగ్, రుడ్డీ షెల్డక్, కింగ్‌ఫిషర్, గ్రేట్ వైట్ పెలికన్, నార్థన్ పిన్‌టెయిల్, యురాసియన్ టీల్, పైడ్ అవోసెట్ అనే జాతులు ఉన్నాయి. ఇండియాలో దాదాపు 400 రకాల వలస పక్షులు ఉన్నాయి. ఇటీవల గుజరాత్‌లోని భుజ్ ప్రాంతానికి ప్రతి ఏడాది లాగే సెంట్రల్ ఏసియా/ యూరోప్‌ల నుంచి ప్రయాణిస్తూ యూరోపియన్ రోలర్, ఎర్రటి తోక కలిగిన స్రైక్, ఫ్లైక్యాచర్, శ్రబ్ రాబిన్, కామన్ కుకూ బీ ఈటర్ లాంటి 8 రకాలైన వలస పక్షుల రాక కోసం పక్షి ప్రేమికులు ఎదురు చూడడం, తమ కెమరాల్లో బంధించడం జరిగింది. తమిళనాడులోని పలు ప్రాంతాలకు యెల్లో వ్యాగ్‌టేయిల్, సిట్రిన్ వ్యాగ్‌టేయిల్, వైట్ వ్యాగ్‌టేయిల్ లాంటి నీటి పక్షులు వలస రావడం అనాదిగా జరుగుతున్నది. ముంబాయి, భరత్‌పూర్, ఢిల్లీ, చెన్నై లాంటి పలు మహానగరాల్లోని పార్కులకు వలస పక్షులు రావడం కూడా నమోదైంది. ప్రతి ఏట 140 - 150 రకాలైన వలస పక్షులు దాదాపు 4 లక్షలు ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలకు చేరతాయి. గాడ్‌విట్, సాండ్‌పైపర్, పిన్‌టేయిల్, స్టింట్స్, పోచర్డ్, విజ్లింగ్ డక్, పెలికన్, స్టార్క్, సైబేరియన్ పక్షులు లాంటి వలస పక్షి జాతులు కొల్లేరు, కొరింగా వణ్యప్రాణి సాంచురీ, పులికాట్ బర్డ్ సాంచురీ లాంటి ప్రాంతాలకు చేరడం గమనిస్తున్నాం. నీటి మీద సంచరించే వలస పక్షుల ఆహారంగా చేపలు, పురుగులు, ఫైటోప్లాంక్టన్స్ లను సేకరిస్తాయి. తెలంగాణ రాష్ట్రంలోకి నిజామాబాదు జిల్లా రుద్రూర్ ట్యాంక్‌కు గ్రేలెగ్డ్ గీస్ అనబడే వలస పక్షి జాతి యూరోప్ నుంచి చేరుతుంది. పూర్వ మెదక్, ఆదిలాబాదు, వరంగల్ (పాకాల, కేశవాపూర్, మేచరాజుపల్లి, ముచ్చర్ల నాగారం, ఘనపురం, శాయంపేట), ఖమ్మం(చింతపల్లి చెరువు), జిల్లాల్లోని జల నిలయాలకు 40-50 రకాలైన వలస ఎక్షులు డిసెంబర్/జనవరి మాసాల్లో చేరతాయి. హైదరాబాదు చుట్టుపక్కల ప్రాంతాల్లోని అమీన్‌పూర్, హిమాయత్‌సాగర్, గండిపేట చెరువులు 150 రకాల వలస పక్షుల (బాతులు, హారియర్స్, ఈగల్స్, ఫాల్కన్, ఫ్లెమింగ్, ఫ్లైక్యాచర్, షోవలర్, వాడర్స్ లాంటివి) విడిదిగా పని చేస్తున్నాయి. వేల కిమీ ప్రయాణించి ఆవాసం, ఆహారం, జల వనరుల ఒడ్డుకు చేరి ప్రకృతి అందాలను ఇనుమడింపజేస్తున్న వలస పక్షుల రాక కోసం అందరం ఎదురు చూడాల్సిందే. చెరువుల దురాక్రమణలు, కుంటను మింగే రియాల్టర్లు, అపరిమిత అనా లోచిత పట్టణీకరణ, జలాశయాలను మింగే ప్రబుద్ధుల కట్టడి చర్యలను తీసుకుంటూ వలస పక్షుల రాకను ఆహ్వానిస్తూ, విదేశీ అతిథి పక్షులకు సాదర స్వాగతాన్ని, అపూర్వ ఆతిథ్యాన్ని ఇద్దాం.

ఐక్యతకు ప్రతీక ఇయు

యూరోపియన్ యూనియన్ (ఇయు) పౌర సమాజం 09 మే రోజున 'యూరోప్ దినోత్సవాన్ని (యూరోప్ డే)' ఘనంగా నిర్వహించుకోవడానికి యూరోప్ దేశాలు సిద్ధంగా ఉన్నాయి. యూరోప్ ప్రాంతంలో 44 దేశాలు ఉండగా, యూరోపియన్ యూనియన్‌లో జర్మనీ, ఫ్రాన్స్, స్పేయిన్, స్వీడెన్, డెన్మార్క్, బెల్జియమ్, బర్గేరియా లాంటి 27 దేశాలు మాత్రమే సభ్యులుగా ఉన్నారు. 2002లో ఈయూ దేశాలు 'యూరో' కరెన్సీని ఆమోదించి అమలులోకి తేవడం ఓ గొప్ప విశేషం. యూరోప్ సమాజం అనేక స్థాయిల్లో సమావేశాలు ఏర్పాటు చేసుకొని, గతాన్ని విశ్లేషించుకొని రేపటి వెలుగుల కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం జరుగుతుంది. ఇయూ పార్లమెంట్, కమీషన్, ఇతర ప్రముఖ సంస్థలతో పాటు ప్రపంచ పౌరసమాజం కూడా యూరోప్ దినం పాటించుట ఆనవాయితీగా వస్తున్నది.

యూరోప్‌లో రాజకీయ ఏకీకరణ కోసం 09 మే 1950 రోజున ప్రయత్నించిన 'రాబర్ట్ షుమన్' ప్రతిపాదించిన 'షూమన్ డిక్లరేషన్'కు గుర్తుగా 09 మే రోజున 'యూరోప్ డే'గా 1985 నుంచి నిర్వహించుట జరుగుతున్నది. షూమన్ ప్రతిపాదనలతోనే 'యూరోపియన్ యూనియన్' భావన మ్నెలకెత్తింది. యూరోప్‌లోని ఫ్రెంచ్, జర్మనీ దేశాలు బొగ్గు, స్టీల్ పరిశ్రమలను ఏకం చేసి "యూరోపియన్ కోల్ అండ్ స్టీల్ కమ్యూనిటీ' నీడన చేర్చి ఉత్పత్తులు చేయడం 18 ఏప్రిల్ 1951న ప్రారంభమైంది. యూరోప్ దినం వేదికగా యూరోపియన్ సమాజం చర్చలు, ఉపన్యాసాలు, నాటికలు, కచేరీలు, వేడుకలు లాంటి పలు కార్యక్రమాలను ఏర్పాటు చేస్తారు. ఆధునిక యూరోపియన్ సమాజం ముందున్న సవాళ్ళను విశ్లేషిస్తూ, ప్రజాక్షేమం వైపుకు ప్రగతి దారులు వేయుటకు కృషి చేయటం జరుగుతుంది. 29 జూన్ 1985న యూరప్ డే, యూరోప్ పతాకం కూడా అమోదించుట జరిగింది. 'యూరోప్‌లో శాంతి, ఐక్యత (పీస్ అండ్ యునిటీ ఇన్ యూరోప్)' కోసం 05 మే రోజున 'కౌన్సిల్ ఆఫ్ యూరోప్', 09 మే రోజున 'యూరోపియన్ యూనియన్' ఆవిర్భావ ఉత్సవాలు జరుపుకుంటారు. 05 మే 1949న 'కౌన్సిల్ ఆఫ్ యూరోప్' ఏర్పడిన తరువాత 1964 నుంచి 'యూరోప్ కౌన్సిల్ దినం' నిర్వహించబడుతున్నది. యూరోప్ డే వేడుకల్లో భాగంగా బ్రెజెల్స్, స్ట్రాస్‌బర్గ్ నగరాల్లోని ఈయూ సంస్థలను (యూరోపియన్ పార్లమెంట్, కౌన్సిల్ ఆఫ్ ఈయూ, యూరోపియన్ కమీషన్, యూరోపియన్ ఎకనమిక్ అండ్ సోషల్ కమిటీ, యూరోపియన్ కమిటీ ఆఫ్ ది రీజియన్) ప్రజల సందర్శనార్థం తెరిచి ఉంచుట జరుగుతుంది. ఈయూ సభ్యదేశాలు ఆధునికత వైపుకు కలిసికట్టుగా ఐక్యతా మంత్రంతో సమగ్రాభివృద్ధి, శాంతియుత సహజీవనం దిశగా అడుగులు వేస్తూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలవాలని కోరుకుందాం.

స్థానిక వార్తలు

ఆదివాసి సేన మండల కమిటీ ఆధ్వర్యంలో ఉచిత అంబలి పంపిణీ, చలి వేంద్రం ప్రారంభం

వాస్తవ నేస్తం,గుడిహత్నూర్: మండల కేంద్రంలో ఆదివాసి సేన మండల కమిటీ ఆధ్వర్యంలో ఉచిత అంబలి పంపిణీ, చలి వేంద్రాన్ని ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏలేటి అశ్విని రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల దాహార్తిని తీర్చేందుకు, ప్రజల సౌకర్యార్థం చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రోజు రోజుకు ఎండ తీవ్రత పెరుగుతున్నందున రహదారిపై వెళ్లే వాహనదారులు, ప్రజలు ఈ చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన జిల్లా అధ్యక్షులు రాయిసిడం జంగు పటేల్, ఆదివాసి సేన రాష్ట్ర నాయకులు పేందోర్ విశ్వనాథ్, తోడషం భూమ పటేల్, ఆదివాసి సేన మండల అధ్యక్షులు సేడ్మకి భీంరావ్, తోషం యంపిటిసి శగీర్ ఖాన్, ఆదివాసి రైతు సేన మండల అధ్యక్షులు కుంరం రాందాస్, మర్సకోల నగేష్ యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుడలఆనిష్,ఆడేసునిల్,సత్యనారాయణ, మాజిద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజారిటీతో ఎంపీగా నగేష్‌ని గెలిపించుకుందాం

వాస్తవ నేస్తం,గుడిహత్నూర్ మండలంలోని చింతగూడ, దంపూర్ గ్రామాలలో బీజేపీ మండల నాయకులు కా ప్రచారంలో పాల్గొన్నారు. పల్లెలలో గడపగడపకు తిరుగుతూ మోడీ సంక్షేమ పథకాలను వివరిస్తూ, మోడీ పాలనలో ప్రతి ఒక్క వర్గానికి మేలు జరిగిందని, మోదీ ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇతర పార్టీల మాటలను నమ్మవద్దని అన్నారు. అదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గోడం నగేష్ ని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో శైలేందర్ వామన్ పాటిల్ కేంద్రే, లక్ష్మన్, అవదుత్, బల్వంత్, మండల యువ నాయకులు జునుగురు మహేష్, నేత.%ఎ% నాగర్గోజే లక్ష్మికాంత్, పిప్పల్ వార్ సంతోష్,అంగత్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ పార్టీ నాయకుల మాటల నమ్మి మోసపోవద్దు

వాస్తవ నేస్తం,గుడిహత్నూర్: ఆదిలాబాద్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు గెలుపు కోసం బిఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేపట్టారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి ఆత్రం సక్కును మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షుడు తిరుమల గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఆరు పథకాల గ్యారంటీ హామీలలో ప్రధాన హామీలను నెరవేర్చడం లేదన్నారు. నాలుగు వేల పెన్షన్, మహిళలకు 2500 ఇచ్చినప్పుడే ఆరు పథకాల గ్యారంటీ హామీలకు విలువ ఉంటుందన్నారు. 10 సంవత్సరాలలో కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్, బిజెపి మాయమాటలు నమ్మి ఆ పార్టీలకు ఓటు వేయొద్దన్నారు. బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి అయిన అత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించి కెసిఆర్ రుణం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జాదవ్ రమేష్,జాదవ్ భీంరావ్, దోమకొండ సుధాకర్, సిద్ధార్థ్ ససానే,రంగుల శ్రీనివాస్ గౌడ్,దేవన్న ,ఖలీల్, ఫడ్ దిలీప్, పోలే కేశవ్,పైటానే విట్టల్, కల్లేపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడలో కేంద్ర బలగాల కవాతు

వాస్తవ నేస్తం,కోదాడ: లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో కోదాడ పట్టణంలో కేంద్ర పోలీసు బలగాలు సిఐఎస్ఎఫ్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ రంగంలోకి దిగింది. శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్ నుండి ఖమ్మం క్రాస్ రోడ్డు, రంగా థియేటర్, సూర్యపేట రోడ్డు వరకు కవాతు నిర్వహించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కవాతు నిర్వహించినట్లు పట్టణ ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకుప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

ఎన్ఎంసీ, టీఎస్ఎంసి దాడులపై జిల్లా మంత్రులు స్పందించాలి

వాస్తవ నేస్తం,ఖమ్మం: గత రెండు రోజులుగా ఖమ్మం పట్టణంలో ఆర్ఎంపిల ప్రథమ చికిత్స కేంద్రాలపై నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసి) , టిఎస్ఎంసీ లు సంయుక్తంగా చేస్తున్న దాడులపై జిల్లా మంత్రులు స్పందించాలని ఆర్ఎంపి సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఖమ్మం పట్టణంలో ఆర్ఎంపిడబ్ల్యూఏ, మైనార్టీ, పట్టణ ఐక్యవేదిక సంఘాల నాయకులకు చెందిన ముఖ్యనాయకులతో పిల్లలమర్రి సుబ్బారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా అధ్యాక్షార్యదర్శులు బొమ్మినేని కొండలరావు బోయినపల్లి శ్రీనివాస్ రావు మైనారిటీ ఆర్ఎంపి ల వ్యవస్థపకుడు నజీర్ధున్ అధ్యక్షుడు హసన్ పట్టణ ఐక్య వేదిక అధ్యక్షుడు పిల్లలమర్రి సుబ్బారావు లు మాట్లాడుతూ తమ కుటుంబాలను పొట్టనింపుకునేందుకు కనీసం మౌళిక వసతులు లేని గ్రామాల్లో గత యాభై సంవత్సరాలుగా పేదప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తూ ప్రాణాలు కాపాడుతున్న తమపై దాడులు చేస్తూ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయడం సరియైందకాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా యాభై వేలమంది ఆర్ఎంపి లు ఇదే వృత్తి పై ఆధారపడి జీవిస్తున్నారని అటువంటి ఆర్ఎంపి ల వ్యవస్థను నిర్వీర్యం లేకుండా చేయాలని చూస్తే జీవనోపాధి కోల్పోయి కుటుంబాలతో రోడ్డు న పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజల మద్దతు తమకే ఉందని పేద ప్రజలనుంచి తమను ఎవరు దూరం చేయలేరన్నారు. ఆర్ఎంపి ల వ్యవస్థ కు నష్టంవాటిల్లే 428 జీవోను సవరించాలని డిమాండ్ చేశారు. 428 జీవో సవరణ చేసి వరకు దశల వారిగా పోరాటాలు చేస్తామని తెలిపారు. ఆర్ఎంపి ల సమస్యలు పరిష్కరం కోసం మూడు సంఘాలు తాత్కాలిక జెఏసి గా ఏర్పాటు చేశామని భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను త్వరలో వెల్లడిస్తామన్నారు. ఇప్పటికైనా జిల్లా మంత్రులు స్పందించి విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ద్రుష్టి కి తీసుకెళ్లి తమకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా గౌరవాధ్యక్షుడు ఆవుకు వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు నల్లమోతు కోటేశ్వం రావు మైనారిటీ నాయకులు ప్రధాన కార్యదర్శి జానీమీయా ఐక్యవేదిక నాయకులు రబ్బానీ మాధవరెడ్డి రహీం గోపాల్ నాగుల్ మీరా షంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

యువకులకు అవకాశం ఇస్తే అభివృద్ధి
స్వతంత్ర ఎంపీ అభ్యర్థి రాథోడ్ సుభాష్

వాస్తవ నేస్తం,ఆదిలాబాద్: పార్లమెంటు ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేస్తున్న రాథోడ్ సుభాష్ కు బోథ్ నియోజకవర్గంలో అనూహ్యంగా మద్దతు లభిస్తుంది. సిలిండర్ గుర్తు భారీ మెజారిటీతో గెలిచే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. గతంలో బోథ్ నుండి గెలిచి ఎం చేశారో తెలియని నాయకులు, ఐదేళ్ళు ఎక్కడ ఉంటారో కూడా ప్రజలకి తెలియని నాయకులు ఈ సారి అవసరం లేదని మెజారిటీ ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. ఈ సందర్భంగా రాథోడ్ సుభాష్ మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే తన ధ్యేయమని అన్నారు. అదే విధంగా విద్యాలయాల మెరుగుపరచడం, రైతులకు నీటి సౌకర్యం కల్పించడం, అన్ని వర్గాల దేవ్వుల్లకు దేవాదాయ శాఖ ద్వారా వారి వారి ఆలయాలు నిర్మించి ఇస్తానని అన్నారు. కేంద్రంలో మోడీ సర్కార్ చేపట్టిన సబ్కా సాత్ సబ్కా వికాస్ నినాదంతో కలిసి పని చేస్తానని అన్నారు. బీజేపీ లో 25 ఏళ్లుగా పనిచేస్తున్నా నని అన్నారు. జెండా మోసి కష్టపడిన వారిని గుర్తించాలని ప్రజలను కోరారు. ఎప్పుడో జమానా కింద వేసిన రోడ్లు ఉన్నాయనీ వాటి విస్తరణ కోసం పని చేస్తానని అన్నారు. ఇచ్చోడ మండలంలోని సిరిచెల్మా మల్లికార్జున స్వామి పుణ్య క్షేత్రమునకు వెళ్లే రోడ్డు ను నాలుగా వరుసల రోడ్డు గా మారుస్తానని అన్నారు. అదే విధంగా ఇచ్చోడ నుండి ఖానాపూర్ కు రోడ్డు సౌకర్యం గెలిచిన రెండు నెలల్లో మంజూరు చేయించి రోడ్డు సౌకర్యం కల్పిస్తానని అన్నారు. బజార్ హాత్నూర్ మండలంలో గతంలో బురద మయం రోడ్డు ఉంటే ఒక బాలుడు అనారోగ్యంతో బాధపడుతూ రోడ్డు బాగా లేక పోవడంతో ఆసుపత్రికి సమయానికి వెళ్ళలేక ప్రాణాలు కోల్పోయిన బాలుడి వార్త తనను ఎంతో బాధ పెట్టిందని అన్నారు. ఇలాంటి ఎన్నో సంఘటనలు రోడ్లు లేక జరగడం అప్పటి నాయకులకు సిగ్గు చేటని అన్నారు. డిజిటల్ యుగంలో కూడా ప్రజలు రోడ్లు , రైల్వే కోసం వేచి చూస్తున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో మార్పు రావాలంటే రైతు బిడ్డగా మి ముందుకు వచ్చిన మి బీజేపీ మాజీ సర్పంచ్ రాథోడ్ సుభాష్ ను భారీ మెజారిటీతో గెలిపించి పార్లమెం టుకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేష రావ్, గోవింద్, సాయి కుమార్, రాథోడ్ సంజీవ్ కుమార్, అజ్జు జాదవ్, తరుణ్ కుమార్, గోరఖ్ నాథ్, బాల కుంబవడ్, వివిధ గ్రామాల పెద్దలు ఉన్నారు.

ఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలి

- శిక్షణ కానిస్టేబుల్ లకు, కేంద్ర బలగాలకు ఎన్నికల విధులపై అవగాహన
- జిల్లా ఎస్పీ గౌష్ ఆలం

వాస్తవ నేస్తం,ఆదిలాబాద్: దేశవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో నాలుగవ విడతలో భాగంగా మే 13న పోలింగ్ నిర్వహించబడుతున్న సందర్భంతో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల విధులను నిర్వహించబోతున్న నూతన శిక్షణ కానిస్టేబుల్ మరియు కేంద్ర బలగాలకు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీసు శిక్షణ కేంద్రం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని సిబ్బందికి పోలింగ్ స్టేషన్ల వద్ద, ఎన్నికల నిర్వహణ పట్ల, జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 87 రూట్లు వాటి లో చేయవలసిన విధుల పట్ల, మొబైల్ పార్టీల నందు, పోలింగ్ సమయం పట్ల వివిధ అంశాలతో కూడిన పూర్తి అవగాహనను సిబ్బందికి శిక్షణ ద్వారా అందించడం జరిగింది. ఏ ఏ విధుల నందు సిబ్బంది చేయవలసిన సూచనలతో కూడిన ఒక సంచికను ప్రతి ఒక్క సిబ్బందికి అందజేయడం జరిగింది. సిబ్బందికి ఎటువంటి అనుమానాలు ఉన్న పుస్తకంలో చూసి నివృత్తి చేసుకోవాలని తెలియజేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సంఘం నిర్ణయించిన సమయం ప్రకారం మే 13 న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించబడుతుందని తెలియజేశారు. పోలింగ్ స్టేషన్ల వద్ద ప్రజలకు 100 మీటర్ల పరిధిలో గూమి కూడకుండా, ప్రజలు క్రమబద్ధీకరణతో క్యూలైన్లను పాటిస్తూ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చూడాలని సూచించారు. పోలింగ్ బూత్ లోపలికి మొబైల్ ఫోన్లను, మంట కలిగించే వస్తువులకు అనుమతి లేదని ప్రజలకు తెలియచేయాలని సూచించారు. పోలింగ్ సెంటర్ లోపలికి ఓటర్ స్లిప్పు, ఐడి కార్డులు లాంటి వాటిని అనుమతించాలని సూచించారు. సిబ్బంది ఎండలు మండుతున్న నేపథ్యంలో ఓఆర్ఎస్ మరియు మంచినీటిని ఎక్కువ గా సేవించి తమ ఆరోగ్యాలని కాపాడుకోవాలని సూచించారు. ఎటువంటి అత్యవసర సమయంలోనైనా మీకు త్వరగా అందుబాటులో ఉండే రూట్ మొబైల్ పార్టీలను సంప్రదించాలని లేనిపక్షంలో స్ట్రైకింగ్ ఫోర్స్ మరియు స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ప్రతి ఒక్క సిబ్బంది వద్ద తాము నిర్వహించే పోలింగ్ స్టేషన్ పరిధిలో వచ్చే ఉన్నతాధికారుల మొబైల్ నెంబర్లను ముందుగానే తీసుకోవాలని సూచించారు. చివరగా పోలీసుల ముఖ్య బాధ్యత ఈవీఎంలను సురక్షితంగా కాపాడటం అని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా జరిగిన సంఘటనలను సిబ్బందికి తెలియపరచి, అలాంటి సంఘటనలు పురాణావృతంగా చూడాలని తెలియజేశారు. రూట్ మొబైల్స్ నందు సిబ్బంది రిసెప్షన్ సెంటర్కు వచ్చేంతవరకు అప్రమత్తంగా ఉంటూ తమ విధులను పూర్తిగా నిర్వర్తించాలని సూచించారు. అదేవిధంగా కేంద్ర బలగాలైన సిఏపిఎఫ్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రిటికల్ మరియు మావోయిస్టు ప్రభావిత పోలింగ్ స్టేషన్లో వద్ద అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని తెలియజేశారు. పోలింగ్ పూర్తి అయిన తరువాత స్ట్రాంగ్ రూముల వద్ద భద్రత లో కేంద్ర బలగాలను వినియోగించునున్నట్లు, భద్రతలో వారి బాధ్యత కీలకంగా ఉండబోతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు సి సమైజాన్ రావు, బి సురేందర్రావు, డీఎస్పీలు బి ప్రకాష్, ఎల్ జీవన్ రెడ్డి, పోతారం శ్రీనివాస్, సిఐకే సత్యనారాయణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాత్రి స్నానం చేయడం మంచిదా?

రాత్రి స్నానం చేయడం వల్ల చాలా లాభాలు ఉన్నాయని తెలియగానే చాలా మంది రాత్రి సమయంలో స్నానం చేస్తున్నారు. ఇక ఉదయం నుంచి చెమటతో బాధ పడి రాత్రి స్నానం చేసి హ్యాపీ గా పడుకోవడం చాలా మందికి ఇష్టం.అందుకే చాలా మంది ప్రతి సీజన్‌లో రాత్రి స్నానం చేసిన తర్వాతే నిద్రపోతారు. మరి ఇలా రాత్రి స్నానం చేయడం నిజంగా మేలు చేస్తుందా లేదా అనే విషయాలు తెలుసుకుందాం. వేసవిలో రాత్రిపూట స్నానం చేయడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది అంటున్నారు నిపుణులు. రోజంతా పరిగెత్తడం వల్ల, చెమట, ధూళి . విషపూరిత బ్యాక్టీరియా కూడా ప్రజల శరీరాలపై పేరుకుపోవచ్చు. ఇది ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో, రాత్రిపూట స్నానం చేయడం వల్ల మీ శరీరం శుభ్రం అవుతుంది. మీకు మంచి నిద్ర వస్తుంది. మీరు రాత్రిపూట చల్లని లేదా గోరువెచ్చని నీటితో స్నానం చేయవచ్చు. రాత్రిపూట స్నానం చేయడం వల్ల మీ ఒత్తిడి తగ్గుతుంది . మీ మానసిక స్థితి మెరుగుపడుతుంది. ఇది మీ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ఏ సీజన్ లోనైనా మంచినీటితో స్నానం చేయవచ్చట. కానీ చల్లటి నీటితో స్నానం చేయడం వల్ల జలుబు, దగ్గు వంటి సమస్యలు రావచ్చు అంటున్నారు.

అధికంగా రోగనిరోధక శక్తి ఉంటే వారు మాత్రం చల్లని నీటితో స్నానం చేయవచ్చు.రాత్రి భోజనం చేసిన వెంటనే స్నానం చేయకూడదట. అలా చేయడం వల్ల జీర్ణక్రియ సమస్యలు వస్తాయట. వాస్తవానికి, రాత్రి భోజనం తర్వాత మన శరీర జీర్ణక్రియకు చురుకుగా అవుతుందట. ఈ సమయంలో స్నానం చేయడం వల్ల ఈ జీర్ణక్రియ ప్రక్రియ ప్రభావితం అవుతుందట. ప్రజలు రాత్రి భోజనానికి , నిద్రించడానికి కనీసం 1-2 గంటల ముందు స్నానం చేయడం ఉత్తమం అంటున్నారు. మీకు ఏ రకమైన ఆరోగ్య సమస్యలు ఉన్నా.. రాత్రిపూట స్నానం చేయడం వల్ల మీ సమస్యలు పెరుగుతుంటే కచ్చితంగా వైద్యుడిని సంప్రదించండి. శరీరాన్ని వెచ్చగా ఉంటే బట్టలు ధరించడం వల్ల జలుబు, దగ్గు వంటి సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చు. మీరు పిల్లలను బయటకు తీసుకువెళితే, వారి చెవులను కప్పేలా జాగ్రత్త పడండి. పిల్లలకు గోరు వెచ్చని నీటిని ఇవ్వండి. కొన్ని రోజులుగా వేడి తన ప్రతాపం చూపిస్తుంది. ఈ క్రమంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. కొన్నిసార్లు వర్షం, కొన్నిసార్లు సూర్యరశ్మి, కొన్నిసార్లు తీవ్రమైన చలి, అన్నట్టుగా ఉంటుంది. అందుకే జాగ్రత్త.

బ్రౌన్ బ్రెడ్ ప్రయోజనాలు...

కొన్ని ఆహారాలను తినడం చాలా మందికి అలవాటు. కానీ వాటి వల్ల జరిగే ప్రయోజనాలు మాత్రం తెలియదు. తెలియకున్నా వారి ఆరోగ్యం మాత్రం పదిలంగా ఉంటుంది.అదే విధంగా మీకు బ్రౌన్ బ్రెడ్ తినే అలవాటు ఉందా? ఉంటే ఎప్పుడు తింటారు? ఎలా తింటారు అనే విషయాలు ఆలోచించాల్సిన అవసరం లేదు. ఓ సారి దీని వల్ల ఉపయోగాలు తెలిస్తే మీ డైట్ లో కచ్చితంగా ఈ బ్రౌన్ బ్రెడ్ ఉండేలా చేసుకుంటారు. మనలో చాలా మంది తెల్లగా ఉండే బ్రెడ్‌నే తింటారు. అయితే బ్రౌన్ బ్రెడ్‌తోనే చాలా రకాల ప్రయోజనాలు ఉన్నాయి అంటున్నారు పోషకాహార నిపుణులు. ఇదెలా ఉంటే వైట్ బ్రెడ్ తినడం వల్ల కొన్ని అనారోగ్య సమస్యలు ఉన్నాయట. అయితే ఈ బ్రెడ్ తినడం వల్ల బరువు పెరగుతారట. అంతేకాదు బ్లడ్‌లో షుగర్ లెవల్స్ కూడా పెరుగుతాయట. ఈ బ్రౌన్ బ్రెడ్ తినడం వల్ల పోషకాలు అందడమే కాదు.. ఎన్నో సంవత్సరాల నుంచి బాధ పడెతున్న వ్యాధులకు కూడా చెక్ పెట్టవచ్చట. బ్రౌన్ బ్రెడ్‌లో ఫైబర్, ప్రోటీన్ కంటెంట్ మెండుగా ఉంటుంది. ఇది తీసుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యలను తగ్గించుకోవచ్చు. పేగు కదలికలకు సహాయ పడుతుంది. పొట్ట సమస్యలను కూడా తగ్గిస్తుంది. అంతే కాకుండా ఇది కొద్దిగా తీసుకున్నా కడుపు నిండుతుంది. అలాగే శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. దీంతో ఈజీగా బరువు తగ్గించుకోవచ్చు.అంతే కాకుండా బీపీ, షుగర్ వంటి వాటిని నియంత్రణలో ఉంచుతుంది. షుగర్, బీపీ ఉండేవారు బ్రౌన్ బ్రెడ్ తీసుకోవడం ఉత్తమం. బ్రైన్ బ్రెడ్ ను గోధుమ పిండితో తయారు చేస్తారు కాబట్టి.. పుష్కలంగా పోషకాలు లభిస్తాయి. ఇది తిన్న వెంటనే శరీరంలో తక్షణమే శక్తి పెరుగుతుంది.

టీ తాగడం వల్ల నల్లగా మారుతారా?

టీని ఇష్టపడని వారు ఎవరు ఉంటారు. టీ అంటే అందరికీ ఇష్టమే. ఆఫీసులో ఉన్నా ఇంట్లో ఉన్నా టీ మాత్రం ఉదయం సాయంత్రం ఓ సిప్ పడాల్సిందే అంటారు చాలా మంది.మరి టీ తాగడం వల్ల కొందరు రంగు మారుతారు అనుకుంటారు. నిజంగానే టీ తాగితే కలర్ మారుతారా? నల్లగా అవుతారా అనే వివరాలు తెలుసుకుందాం. కొందరు దీనిని నిజం అని అంగీకరిస్తే.. మరికొందరు దీనిని పుకారు అంటారు. మీరు కూడా ఈ విషయంలో అయోమయంలో ఉన్నట్లయితే, ఈ రోజు ఆరోగ్య నిపుణులు ఏమని చెప్పారో ఓ సారి లుక్ వేయండి. టీ తాగడానికి ప్రజల ఛాయతో ఎలాంటి సంబంధం లేదని అంటున్నారు నిపుణులు. టీ తాగడం వల్ల నల్లగా మారుతారు అనడం కేవలం అపోహ మాత్రమేనట. ఈ విషయంలో సందేహం అవసరం లేదు అంటున్నారు. వ్యక్తుల చర్మ రంగు వారి జన్యుపరమైన కారకాలపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. మీరు ఎంత టీ తాగినా అది మీ ఛాయపై ప్రభావం చూపదు అని తేల్చి చెప్పారు. చాలా వేడిగా ఉన్న టీ తాగడం వల్ల కొన్నిసార్లు పెదవులపై పిగ్మెంటేషన్ ఏర్పడవచ్చు, కానీ టీ పెదవుల రంగును మార్చదు.టీని అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో యాంటీఆక్సిడెంట్ల లోపం ఏర్పడుతుందని.. అందుకే పరిమితిగా మాత్రమే టీ తాగాలి అని సలహా ఇస్తున్నారు. కొందరు స్కిన్ కలర్ ఫెయిర్ గా ఉండేలా ట్రీట్ మెంట్ తీసుకుంటారు, అయినా కూడా స్కిన్ కలర్ శాశ్వతంగా మార్చుకోలేకపోతారు. కొంత సమయం తరువాత, చర్మం దాని సహజ రూపానికి తిరిగి వస్తుంటుంది. వేసవిలో చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే, ప్రజలు తగిన మోతాదులో నీరు తాగాలి. శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుకోవాలి. ఈ సీజన్‌లో పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవడం అలవాటు చేసుకోవాలి.. విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. దీని వల్ల చర్మం మెరుగుపడుతుంది. ప్రజలు తమ రోజును టీతో ప్రారంభిస్తారు. టీ లేకుండా రోజు అసంపూర్ణంగా అనిపిస్తుంది. అన్ని కాలాల్లో టీ తాగడానికి అందరూ ఇష్టపడతారు.కొందరికి మసాలా టీ అంటే ఇష్టం ఉంటుంది. ఈ టీ తాగడం వల్ల శరీరం, మనస్సు రెండూ చురుకుగా ఉంటాయట.కానీ టీ విషయంలో కాస్త జాగ్రత్త. లిమిట్ గా తీసుకోండి.

మూర్ఛవచ్చిన వ్యక్తికి నీళ్లు తాగిస్తున్నారా!



ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి.. అయితే కొన్ని ప్రాంతాలలో 40 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇంతటి వేడి వాతావరణంలో అనేక రకాల వ్యాధులు వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా తీవ్రంగా వీచే వేడి గాలుల వల్ల అధిక ఎండల వల్ల మనిషి డీ హైడ్రేట్ అవుతారు..దీంతో మనిషి మూర్ఛపోయే ప్రమాదం కూడా ఉంది.. గుండె సమస్యలు వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయి.. అంతేకాదు ఎండల తీవ్రత కారణంగా ప్రజలు స్పృహ తప్పి పడిపోతూ ఉంటారు ..అయితే ఇలా అపస్మారక స్థితిలో ఉన్న వారిని స్పృహలోకి తీసుకురావడానికి వారికి నీరు తాగించే ప్రయత్నం చేస్తూ ఉంటారు.. ముఖ్యంగా అపస్మారక స్థితిలో ఉన్న వారిని స్పృహలోకి తీసుకురావడానికి చేయాల్సిన ప్రథమ చికిత్స చాలా మందికి తెలియదు.. అందులో భాగంగానే ఇలా నీళ్లు తాగించే ప్రయత్నం చేస్తారు.. అయితే స్పృహ తప్పిన వారికి నీళ్లు తాగిస్తే ఏం జరుగుతుంది అనే విషయాన్ని వైద్యనిపుణులు స్పష్టంగా తెలియజేశారు .. ఈ క్రమంలోనే కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కొన్ని విలువైన మార్గదర్శకాలను విడుదల చేస్తూ ప్రథమ చికిత్స ఎలా చేయాలో వెల్లడించింది. ఎవరైనా అకస్మాత్తుగా స్పృహ తప్పితే వారికి నీళ్లు ఇవ్వకూడదు.. అపస్మారక స్థితిలో ఉన్న వారికి నీళ్లు తాగించినప్పుడు వారు నీరు సరిగ్గా తాగలేరు.. నీళ్లు కడుపులోకి ప్రవేశించవు.. అలాంటి సమయంలో గుండెల్లో మంటలు రావచ్చు ..శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవవచ్చు. వారి ఆరోగ్యం మరింత దిగజారే అవకాశాలు ఉన్నాయి.. అందుకే స్పృహ లేని వ్యక్తులకు నీళ్లు తాగించే ప్రయత్నాన్ని ఎట్టి పరిస్థితుల్లో కూడా చేయకండి.. అపస్మారక స్థితికి చేరుకున్నప్పుడు ముందుగా వారి తలను చేతులతో పైకి లేపాలి. ఆ తర్వాత ముఖం మీద కొన్ని నీళ్లు చల్లాలి.. ఆ తర్వాత శ్వాస తీసుకుంటున్నారా? లేదా ? పల్స్ ఉందా? లేదా ? అని చూడడం తప్పనిసరి .. ఈ రెండు ఉన్నట్టయితే ఇక ఆ వ్యక్తి స్పృహ లేని వ్యక్తికి శ్వాస సరిగ్గా రాకపోతే వెంటనే సి పి ఆర్ చేయాలి.. ఇక దీనిని ఎలా చేయాలంటే రోగి యొక్క చాతి మధ్యలో ఎవరైనా సరే తమ రెండు అరచేతులను ఒకదానిపై ఒకటి పెట్టాలి.. ఆ తర్వాత నెమ్మదిగా ఛాతిని ఒక నిమిషంలో 100 నుండి 120 సార్లు పుష్ చేయాలి. అలా రెండు మూడు సార్లు చేయడాన్ని ఇక్కడ సిపిఆర్ అంటారు . ఇలా చేయడం వల్ల శరీర భాగాల్లో ఆక్సిజన్ తో కూడిన రక్తం సరఫరా అయి. మనిషి స్పృహలోకి వస్తారు.. వెంటనే దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించాలి.

ఆరోగ్యానికి డోకా ఉండదు.

పెరుగులో ఉప్పు, చక్కెర ఏది కలిపి తింటున్నారు?

పాలు, పెరుగు వంటివి తినడం చాలా మందికి ఇష్టం. ఇక అన్నం తిన్న తర్వాత ఒక ముద్ద అయినా పెరుగు తినాలి అనిపిస్తుంది. వేసవి కాలంలో దీని డిమాండ్ మరింత ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే ఇది మన కడుపును చల్లగా ఉంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. అంతే కాకుండా మన ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది పెరుగు. కొందరు పెరుగులో ఉప్పు వేసి తింటే మరికొందరు చక్కెర వేసుకుంటారు. కొందరు వట్టి పెరుగును మాత్రమే తింటారు. మరి ఉప్పు, చక్కెర ఈ రెండింటిలో ఏది మంచిది అనే వివరాలు ఓ సారి చూసేయండి. పెరుగును ఎలా తినాలి? దీని వల్ల ఫిట్ గా ఉండాలి అంటే ఏం చేయాలో కూడా తెలుసుకుందాం. పెరుగులో ఏది కలుపుకుని తినాలో తెలియక చాలామంది అనుమానంతో ఉంటారు. ఆయుర్వేదం ప్రకారం, మీరు పెరుగులో చక్కెర లేదా ఉప్పు వేయకుండా, సాదాగా తినడానికి ప్రయత్నించండి. ఉప్పు, లేదా చక్కెర ఏది లేకుండా తినకపోతే కాస్త చక్కెరతో తినండి.మధ్యాహ్నం, రాత్రి సమయంలో కాస్త ఉప్పు కలుపుకొని తినండి. మొత్తం మీద రాత్రిపూట పెరుగు తినకుండా ఉండటానికి ట్రై చేయండి. కొందరికి ప్రతిరోజూ పెరుగు తినడం వల్ల సమస్యలు కూడా రావచ్చు. అలాగే పెరుగులో తేనె, నెయ్యి, పంచదార, ఉసిరికాయ కలిపి తింటే ఆరోగ్యం బాగుంటుంది అంటున్నారు నిపుణులు. డయాబెటిక్ ఉన్నవారు చక్కెరకు బదులుగా ఉప్పు కలపుకొని తినాలి. ఉప్పు కలిపి పెరుగును తినడం వల్ల జీర్ణం అవుతుందట. కానీ అధిక రక్తపోటు ఉన్నవారు మాత్రం ఉప్పుతో తినకూడదు అంటున్నారు నిపుణులు. తింటే కచ్చితంగా బీపీ వస్తుందట. స్ట్రోక్, హైపర్ టెన్షన్ వచ్చే అవకాశం కూడా ఉంది. పెరుగు లస్సీ కూడా వేసవిలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పెరుగులో చక్కెరను కలిపి తింటే చల్లదనం అంటారు నిపుణులు. దీని వల్ల మీరు వేడి నుండి ఉపశమనం పొందుతారు. దీంతో పాటు శరీరంలో శక్తి వచ్చి తాజాదనాన్ని కలిగిస్తుంది. హైడ్రేషన్ కూడా బాగానే ఉంటుంది . నీటి కొరత ఉండదు. కాబట్టి పెరుగును తినండి. కానీ కాస్త జాగ్రత్తగా తెలుసుకొని తినండి.

స్థానిక వార్తలు

ఈ నెల 13న వేతనంతో కూడిన సెలవు: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

వాస్తవ నేస్తం,సంగారెడ్డి: ఈ నెల 13న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ జరగనున్న సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13న సోమవారం అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు, పరిశ్రమలకు పరిశ్రమలకు ఎన్నికల సమయంలో వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించారు.

రాజ్యసభకు రాబర్ట్ వాద్రా

న్యూఢిల్లీ : అమేథీ సీటును కాంగ్రెస్ అధిష్టానం కేఎల్ శర్మకు కేటాయించిన తరువాత కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రా కీలక వ్యాఖ్యలు చేశారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. తాను రాజకీయాల్లోకి ఖచ్చితంగా వస్తానని పేర్కొన్నారు. బహుశా రాజ్యసభ ఎంపీగా కావొచ్చంటూ ఆయన హింట్ ఇచ్చారు. తాను రాజకీయాల్లోకి రావాలనుకుంటున్నది సమాధానాలు చెప్పడానికి కాదని, దేశ ప్రజలకు సేవ చేయడానికి.. అది కూడా రాజ్యసభ ద్వారా కొవొచ్చు అంటూ ఆయన అన్నారు. ఖచ్చితంగా తాను త్వరలో పాలిటిక్స్ లోకి వస్తున్నానని.. దేశ ప్రజల కోసం పనిచేస్తానని ఆయన అన్నారు.ఎన్నికల సందర్భంగా ప్రధాని మోదీ మంగళసూత్రం గురించి మాట్లాడడం సరికాదన్నారు. ఓ ప్రధాని మాట్లాడే మాటలు కాదు అవి అంటూ ఆయన పేర్కొన్నారు. ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ చాలా కష్టపడుతున్నారన్నారు. తాను షో చేయడానికి పాలిటిక్స్ లోకి రావాలనుకోవడంలేదని.. ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయంలోకి వస్తున్నాని చెప్పారు.ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ ఎప్పుడూ కూడా దేశ ప్రజలకు ఏ విధంగా సేవ చేయాలి.. దేశాన్ని ఏ విధంగా అభివృద్ధి పరచాలి అనే అంశాలపైనే చర్చించుకుంటారని, వారి అడుగులు కూడా అటు వైపే ఉంటాయని ఆయన అన్నారు. అమేథీ ఎంపీ టికెట్ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు కేఎల్ శర్మకు కేటాయించారని చెప్పారు. తమ ఫ్యామిలీలో ఎలాంటి ఇష్యూస్ లేవని, తామంతా కూడా కలిసి దేశం కోసం పని చేస్తున్నామని అన్నారు.ఇదిలా ఉంటే, అమేథీ ఎంపీ స్థానానికి సంబంధించి టికెట్ విషయంలో చివరి వరకు సస్పెన్స్ నెలకొన్నది. చివరకు కేఎల్ శర్మకు కేటాయిస్తూ కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అయితే, మొదటగా అమేథీ నుంచి ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రా బరిలో ఉంటారని, ఆయనకే కాంగ్రెస్ టికెట్ ఇస్తుందని ఊహాగానాలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే, కేఎల్ శర్మకు పార్టీ టికెట్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో అక్కడ కాంగ్రెస్ తరఫున కేఎల్ శర్మ బరిలో ఉన్నారు. ఇటు బీజేపీ నుంచి కేంద్రమంత్రి స్మృతి ఇరానీ బరిలో ఉన్నారు. ఈ సీటులో ఎలాగైనా గెలవాలని ఇటు బీజేపీ, అటు కాంగ్రెస్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడ పోటీ కీలకంగా మారింది.

గరం..గరంగా గుంటూరు

గుంటూరు : అమరావతి రాజధాని విస్తరించి ఉన్న గుంటూరు జిల్లా రాజకీయం రసవత్తరంగా తయారైంది. పోటీలో ఉన్న అభ్యర్థులు తమదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఎత్తులపై ఎత్తులతో అక్కడి పాలిటిక్స్ ఉత్కంఠభరితంగా మారాయి. తమకు అనుకూలమైన వర్గాలను మరింత ఆకట్టుకోవడానికి కేండెట్లు తెగ ప్రయత్నిస్తున్నారు. ఆ క్రమంలో వృత్తిపరంగా ఒక వర్గీయులు మాత్రం అభ్యర్థులంతా తమవారే ఎవరి పక్షాన నిలవాలి అని ఆలోచనలో పడ్డారంట. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఎన్నికల ప్రచారాలు జోరుగా సాగుతున్నాయి. మొత్తం 17 నియోజకవర్గాల్లో అభ్యర్థులు తమ గెలుపు కోసం అహోర్నిశలు కృషి చేస్తున్నారు. ప్రజలను ఆకట్టుకోవటానికి తమ పార్టీ మేనిఫెస్టోతో పాటు అనేక అంశాలు ప్రస్తావిస్తూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. అందులో భాగంగా ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేసి తాము గెలిస్తే ఒనగూరే ప్రయోజనాలపై వివరిస్తున్నారు. జిల్లాలో మెడికల్ ఫీల్డ్‌కి చెందిన అభ్యర్థులు పలువురు పోటీ పడుతున్నారు. గుంటూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ఎన్ఆర్ఐ డాక్టర్ గుంటూరు వెస్ట్ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి వికాస్ హాస్పటల్స్ డైరెక్టర్.. గుంటూరు వెస్ట్ వైసీపీ కేండెట్ విడుదల రజినీ ప్రస్తుతం ఏపీ హెల్త్ మినిస్టర్ ..చిలకలూరిపేట నుంచి షిఫ్ట్ అయి వచ్చిన మంత్రి రజనీ గుంటూరు వెస్ట్ అభ్యర్థినిగా పోటీలో ఉండటంతో ఆ సెగ్మెంట్ అందరి ద?ష్టినీ ఆకర్షిస్తుంది.. వైద్య సేవలకు పెట్టింది పేరైన అక్కడ పోటీలో ఉన్న అభ్యర్థులు ముగ్గురూ మెడికల్ ఫీల్డ్ కు సంబంధించిన వారు అవ్వడంతో ఆ రంగం వారు ఎవరివైపు మొగ్గు చూపుతారనేది ఆసక్తికరంగా మారింది.. ఎన్నికల అఫిడవిట్‌లో తన ఆస్తులు ప్రకటించి యావత్తు దేశం దృష్టి తనవైపు తిప్పుకున్న పెమ్మసాని చంద్రశేఖర్ ప్రచారంలో స్పీడ్ పెంచుతున్నారు. డాక్టర్లతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో వారిని ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. ప్రజల్లో ప్రచారం చేస్తున్న సమయంలో కూడా వైసీపీ ప్రభుత్వ విధానాలపై ఆయన అదే దూకుడు ప్రదర్శిస్తున్నారు.తాను గుంటూరు ఎంపీగా గెలిస్తే తప్పకుండా డాక్టర్స్‌కు సంబంధించి సమస్యల పరిష్కారానికి పెమ్మసాని హామీ ఇచ్చారు. వికాస్ హాస్పిటల్ డైరెక్టర్ అయిన గల్లా మాధవికి కూడా మెడికల్ ఫీల్డ్‌లో విస్తృత పరిచయాలున్నాయి. ఆమె కూడా వైద్యులతో ప్రత్యేకంగా భేటీ అవుతూ టీడీపీకి అనుకూలంగా పనిచేయమని కోరుతున్నారు. ప్రస్తుతం ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న విడుదల రజనీ మెడికల్ ఫీల్డ్‌లో తనకున్న పరిచయాలను ఉపయోగించుకోవడానికి తెగ ప్రయత్నిస్తున్నారు. వారందరితో రజనీ ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసి తనకు సహకరించాలని కోరుతున్నారు.ఆ ముగ్గూరు తమ రంగానికి సంబంధించిన వారే కావడంతో ఎవరి వైపు నిలబడాలో తెలియక వైద్యరంగ ప్రముఖులు ఆలోచనలో పడుతున్నారంట. ఇక జిల్లాలోని నరసరావుపేటు అసెంబ్లీ సెగ్మెంట్ బరిలో పోటీ పడుతున్న ప్రధాన పార్టీల అభ్యర్థులిద్దరూ డాక్టర్లే .. వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రముఖ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మరో సారి పోటీలో ఉన్నారు. అదేవిధంగా టిడిపి నుంచి బరిలో ఉన్న చదలవాడ అరవింద్‌బాబుకు వైద్యుడిగా నరసరావుపేటలో మంచి పేరుంది.2019 ఎన్నికల్లో తొలిసారి ఎన్నికల బరిలో దిగిన డాక్టర్ చదలవాడ. వైసీపీ నుంచి పోటీ చేసిన సహచర డాక్టర్ గోపిరెడ్డి చేతిలో పరాజయం పాలయ్యారు. ప్రస్తుతం హ్యాట్రిక్ విజయంపై కన్నేసిన గోపిరెడ్డి శ్రీనివాస్ వైద్యుడిగా తనకున్న పరిచయాలతో ప్రచారం చేసుకుంటున్నారు. గత ఎన్నికల్లో పరాజయం పాలైన చదలవాడకు ఈ సారి ఆ సానుభూతి పనిచేస్తుందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. మరి ఈ వైద్యరంగ ప్రముఖుల్లో ఎవరు ఓటరు నాడిని ఒడిసి పట్టుకుంటారో చూడాలి.

మాస్ కాపీయింగ్ కోసమే.. ఈ ప్లాన్?

- కాకతీయ యూనివర్సిటీ అధికారులనే తప్పుదోవ పట్టించారా..?
- లేదా అధికారులను మేనేజ్ చేశారా..?
- నిర్మల్ జిల్లా డిగ్రీ విద్యార్థులకు ఆదిలాబాద్ జిల్లా బోథ్ లో పరీక్ష కేంద్రాలు
- సారంగాపూర్, దిలార్ పూర్ ప్రైవేట్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు బోథ్ లోని వాగ్దేవి కళాశాలలో పరీక్ష కేంద్రాలు
- దూర భారంతో విద్యార్థులకు తప్పని ఇక్కట్లు
- మాస్ కాపీయింగ్ కోసమే ఈ ప్లాన్ అని విమర్శలు



వాగ్దేవి కళాశాల పరిసర ప్రాంతాల్లో మాస్ కాపింగ్ స్లిప్'లు

సారంగాపూర్, దిలార్ పూర్ మండలాల డిగ్రీ విద్యార్థులకు పరీక్ష కేంద్రంగా కేటాయించిన బోథ్ మండల కేంద్రంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాల

వాస్తవ నేస్తం,ఆదిలాబాద్ బ్యూరో: నిర్మల్ జిల్లా కేంద్రంలో తమ విద్యార్థులకు పరీక్ష కేంద్రాలు వుంటే పాస్ పర్సంటేజీ తగ్గుతుంది అనుకున్నారో..? లేదా జిల్లా కేంద్రం అవ్వడంతో ఫ్లయిన్స్ స్కాడ్ బృందాలు తరచుగా పరీక్ష కేంద్రాల్లో తనిఖీలు నిర్వహిస్తే తమ విద్యార్థులు మాస్ కాపీ చేయడానికి ఇబ్బంది అవుతుంది అని అనుకున్నారో..? లేదా ఆ కాలేజీల యజమాన్యాలు ఒకటే ఏమో..?... కానీ నిర్మల్ జిల్లాలోని సారంగాపూర్, దిలార్ పూర్ ప్రైవేట్ డిగ్రీ కళాశాల యజమాన్యాలు మంచి ప్లానే వేశారు. తమ కళాశాలల పాస్ పర్సంటేజీ పెంచుకోవడానికి ఏకంగా 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రంలోని వాగ్దేవి కళాశాలలో సెంటర్ వేయించుకోవడం ఆ కళాశాలల యజమాన్యాల తీరుపై సత్వర అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ రెండు మండలాల కళాశాల విద్యార్థులకు నిర్మల్ జిల్లా కేంద్రంలోని పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయాలి కానీ దానికి భిన్నంగా నిర్మల్ జిల్లా విద్యార్థులకు ఆదిలాబాద్ జిల్లాలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇలా సొంత జిల్లాలో కాకుండా పక్క జిల్లాలో డిగ్రీ విద్యార్థులకు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడంపై కాకతీయ యూనివర్సిటీ అధికారుల తీరుపై ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులను మేనేజ్ చేసుకుని మాస్ కాపీయింగ్ కోసం మారుమూల ప్రాంతాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసుకునేలా చేశారని తెలుస్తోంది.

జోరుగా మాస్ కాపింగ్...

బోథ్ మారుమూల ప్రాంతం కావడం, మాస్ కాపీయింగ్'కు అనుకూలంగా ఉంటుందని, తమ కళాశాల పర్సంటేజీ పాస్ పర్సంటేజీ పెంచుకోవడం కోసమే కాకతీయ యూనివర్సిటీలో తమకున్న పరిచయాలతో ఈ ప్రైవేటు డిగ్రీ కళాశాల యజమానులు చక్రం తిప్పినట్లు పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. దీనికి తోడు బోథ్ కళాశాల పరిసర ప్రాంతాలలో మాస్ కాపీ చిట్టీలు పెద్ద ఎత్తున పడి ఉండడంతో మాస్ కాపీ ఫుల్లుగా జరుగుతుందని, ఇలా మాస్ కాపింగ్ జరిగితే కష్టపడి చదివే విద్యార్థుల భవిష్యత్తు ఏమవుతుందో అని విద్యార్థుల తల్లిదండ్రులను ఆందోళన చెందుతున్నారు.

కేసీఆర్‌పై గుర్రుగా కమ్మ లీడర్లు

హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ పట్ల కమ్మ సామాజిక వర్గం ఓటర్లు వ్యతిరేకంగా ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. కొంత కాలంగా చంద్రబాబు పట్ల బీఆర్ఎస్ అనుసరిస్తున్న విధానమే అందుకు కారణమని తెలుస్తున్నది. జగన్ మళ్లీ అధికారంలోకి వచ్చే చాన్స్ ఉందని ఇటీవల కేసీఆర్ ప్రకటించడాన్ని కమ్మ సామాజిక వర్గం లీడర్లు జీర్ణించుకోలేకపోతున్నట్టు తెలుస్తున్నది. దీంతో లోక్ సభ ఎన్నికల్లో గంపగుత్తగా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఓటు వేసే చాన్స్ ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. కొంత కాలంగా ఏపీ మాజీ సీఎం చంద్రబాబు విషయంలో బీఆర్ఎస్ వ్యవహరిస్తున్న తీరును కమ్మ సామాజిక వర్గం లీడర్లు తప్పుపడుతున్నారు. ఈ మధ్య మాజీ సీఎం కేసీఆర్ ఓ టీవీ చానల్ డిస్కషన్‌లో 'ఏపీలో జగన్ మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశం ఉంది' అని ప్రకటించారు. దీంతో జగన్ గెలుపు కోసం కేసీఆర్ పరోక్షంగా సాయపడు తున్నారనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా చంద్రబాబుకు వ్యతిరేకంగా పనిచేసిందని గుర్తు చేస్తున్నారుఅసెంబ్లీ ఎన్నికలకు ముందు ఏపీ ప్రభుత్వం చంద్రబాబును అరెస్ట్ చేసింది. ఈ అరెస్టును వ్యతిరేకిస్తూ హైదరాబాద్‌లో ఉన్న బాబు మద్దతుదారులు, కమ్మ సామాజిక వర్గం లీడర్లు ఆందోళనకు దిగారు. ఆందోళనకారులను అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం, ఎలాంటి నిరసనలకు అనుమతి ఇవ్వొద్దని నిర్ణయం తీసుకున్నది. ఈ విషయంపై అప్పట్లోనే కమ్మ కుల పెద్దలు సమావేశమై బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఓటు వేయాలని నిర్ణయానికి వచ్చినట్టు ప్రచారం జరిగింది.

ప్రస్తుత ఎన్నికల్లో ఖమ్మం ఎంపీ సీటును తమ సామాజిక వర్గానికి ఇవ్వాలని కమ్మ లీడర్లు చివరి వరకు కాంగ్రెస్ అధిష్టానంపై ఒత్తిడి తెచ్చారు. కానీ, స్థానిక రాజకీయ కారణాలతో ఆ సీటును రఘురామరెడ్డికి కేటాయించారు. ఈ నిర్ణయాన్ని కమ్మ లీడర్లు అందరూ తప్పుపట్టారు. దీంతో ఈ ఎన్నికల్లో ఆ సామాజిక వర్గం లీడర్లు కాంగ్రెస్‌కు సహకరిస్తారా..? లేదా..? అనే అనుమానాలు నెలకొన్నాయి. కానీ బీఆర్ఎస్ వ్యవహరిస్తున్న తీరుతో ఆ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావుకు సపోర్ట్ ఇవ్వకుండా, కాంగ్రెస్ అభ్యర్థి వైపు మొగ్గుచూపుతున్నట్టు టాక్ ఉంది.

హాయ్ కాంగ్రెస్ అంటున్న టీపీసీసీ

హైదరాబాద్ : లాస్ట్ రౌండ్ ఎన్నికల ప్రచారం విస్తృతంగా చేయాలని టీపీపీసీ అనుబంధ సంఘాలన్నింటికి సూచించింది. ఎన్ఎస్ యూఐ, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్నారై సెల్స్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల విభాగాలతో పాటు అన్ని కుల సంఘాలు, ఫెడరేషన్లు ఎన్నికల క్యాంపెయిన్ పాల్గొనాలని పేర్కొంది. చివరి మూడు రోజుల్లో అన్ని గ్రామాలను చుట్టేయాలని టీపీసీసీ ఆదేశాలిచ్చింది. ఇంటింటికి 'హాయ్ కాంగ్రెస్' పేరిట ఎన్నికల ప్రచారం జరగాలని నొక్కి చెప్పింది. జిల్లా కమిటీలతో సమన్వయమై, ఎక్కడికక్కడ గ్రామాలన్నీ కాంగ్రెస్ మయం చేయాలని అన్ని జిల్లాలకు సూచనలు ఇచ్చారు.వార్ రూమ్ నుంచి యాక్షన్ ప్లాన్ జిల్లా నేతలకు చేరింది. ప్రచారంతో పాటు పోల్ మేనేజ్‌మెంట్, కో ఆర్డినేషన్, నేతల మధ్య విబేధాలు రాకుండా జగ్రత్త పడాలని టీపీసీసీ కోరింది. ఇందుకోసం కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాలన్నింటి నుంచి జిల్లాకు ఒకరు చొప్పున మానిటరింగ్ చేయాలని స్పష్టం చేసింది. ఇంత కాలం ప్రచారం చేసింది ఒక ఎత్తయితే.. చివరి మూడు రోజుల ప్రచారం సత్ఫలితాలను తీసుకురావడంలో మేలు చేస్తుందని టీపీసీసీ కీలక నేతలు అనుబంధ సంఘాలకు వివరించారు. దీంతో అనుబంధ సంఘాల ముఖ్య నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా 17 పార్లమెంట్ సెగ్మెంట్ లలో ప్రచారానికి రెడీ అయ్యారు. కుల సంఘాలు, యూత్, రైతులతో మీటింగ్‌లు నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు కోరనున్నారు.రాష్ట్రంలో 14 సీట్లు పక్కా అని సీఎం నుంచి మంత్రుల వరకు ప్రతి రోజు చెబుతున్నారు. ఇప్పుడు ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు రోజుకో కొత్త స్ట్రాటజీని

ఇంప్లిమెంట్ చేయాల్సిన పరిస్థితులు వచ్చాయి. కొన్ని చోట్ల బీజేపీ, బీఆర్ఎస్ గ్రౌండ్ లెవల్ లీడర్లతో ఇంటర్నల్ పాలిటిక్స్‌కు చొరవ చూపుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. అయితే సాధారణ పబ్లిక్‌ను కన్విన్స్ చేయగలిగితే పార్టీ పెట్టుకున్న టార్గెట్‌ను చేరుకోవచ్చని నేతలు అభిప్రాయపడుతున్నారు. దీంతో చివరి మూడు రోజుల పాటు గాంధీభవన్‌లోని పార్టీ అనుబంధ విభాగాలు, నేతలు, జిల్లా కమిటీ, కో ఆర్డినేషన్ టీమ్‌లన్నీ ప్రచారంలో నిమగ్నం కానున్నాయి. అనుబంధ సంఘాల ప్రణాళికను సంపూర్ణంగా సక్సెస్ చేసేందుకు గాంధీభవన్‌లోని వార్ రూమ్ నుంచి ఎప్పటికప్పుడు ఆదేశాలు అందనున్నాయి.

ఓటీటీలోకి ఎంట్రీ ఇవ్వబోతున్న రామ్

టాలీవుడ్ నటుడు ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని డిజిటల్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తుంది. అప్పుడెప్పుడో ఇస్మార్ట్ శంకర్‌తో హిట్ కొట్టిన రామ్‌కి మళ్లీ సరైన హిట్ పడలేదు. ఈ మధ్య బోయపాటి డైరెక్షన్‌లో వచ్చిన స్కంద కూడా బాక్సాఫీస్ వద్ద అట్టర్ ఫ్లాప్‌గా నిలిచింది. ముఖ్యంగా మూవీలోని కొన్ని సన్నివేశాలు అయితే మీమర్స్ పండగా చేసుకున్నారు. ఇక ఈ సినిమా అనంతరం స్టార్ దర్శకుడు పూరీ జగన్నాథ్‌తో రామ్ డబుల్ ఇస్మార్ట్ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా ప్రస్తుతం ముంబైలో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే ఈ సినిమా చేస్తునే రామ్ ముందు జాగ్రత్తగా డిజిటల్ ఎంట్రీ ఇచ్చే ప్లాన్ లో ఉన్నాడని టాక్ నడుస్తోంది. దీనికి సంబంధించి రీసెంట్‌గా నెట్‌ఫ్లిక్స్‌తో చర్చలు కూడా జరిపినట్లు తెలుస్తుంది. నెట్‌ఫ్లిక్స్‌తో కలిసి రామ్ పోతినేని ఒక వెబ్ సిరీస్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌ను ప్రకటించనున్నట్లు సమాచారం. అయితే ఇది ఏ జోనర్‌లో రాబోతుంది అనేది మాత్రం ఇంకా తెలియలేదు. కాగా దీనిపై అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు రామ్ దర్శకుడు హరీష్ శంకర్‌తో కూడా ఓ సినిమా చేసేందుకు చర్చలు జరుపుతున్నాడు. ఇందుకోసమే కొద్దిరోజుల క్రితం రామ్.. హరీష్ శంకర్‌ని కలిసి స్క్రిప్ట్ కూడా విన్నాడట. త్వరలోనే ఈ కాంబో కూడా ఓకే అయ్యే అవకాశం ఉంది.

రిలీజ్‌కు ముందే రికార్డ్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ 'కల్కి 2898 ఏడీ' ఈ సినిమాకు మహానటి సినిమా ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తుండగా.. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొనే, దిశా పటానీ, పశుపతి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. భారతీయ పురాతన ఇతిహాసం మహాభారతం కాలం నుంచి ప్రారంభమై 2898 సంవత్సరంతో పూర్తయ్యే స్టోరీతో ఈ మూవీ రానుంది. అయితే తాజాగా ఈ సినిమా కన్నడ డిస్ట్రిబ్యూషన్ రైట్స్‌కి సంబంధించి సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ మూవీ కన్నడ డిస్ట్రిబ్యూషన్ రైట్స్‌ను శాండల్‌వుడ్ అగ్ర నిర్మాణ సంస్థ కేవిన్ ప్రోడక్షన్స్ భారీ ధరకు దక్కించుకున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. అయితే ఎంత ధరకు దక్కించుకున్నారు అనేది మాత్రం చిత్రబృందం వెల్లడించలేదు. ఇక సైన్స్ ఫిక్షన్ జానర్‌లో వస్తున్న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

సోషల్ మీడియాను ఊపేస్తున్న అల్లు అర్జున్ ట్వీట్!

పవన్ కళ్యాణ్ కి ఆయన పార్టీ జనసేనకు టాలీవుడ్ నుండి అంతకంతకు మద్దతు పెరుగుతుంది. పిఠాపురం నుండి ఎన్డీయే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పవన్ కళ్యాణ్ గెలవాలని పలువురు చిత్ర ప్రముఖులు భావిస్తున్నారు.తాజాగా ఈ లిస్ట్ లో స్టార్ హీరో అల్లు అర్జున్ చేరారు. ఒకప్పుడు పవన్ కళ్యాణ్ పై 'తగ్గను బ్రదర్' అంటూ వ్యతిరేకంగా కామెంట్స్ చేసి అల్లు అర్జున్ ఆయన అభిమానుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొన్నారు. కానీ కీలకమైన ఏపీ ఎన్నికల వేళ మామ పవన్ గెలుపు కోసం ముందుకొచ్చారు. పవన్ కళ్యాణ్ విజయం సాధించాలని ఆయన సోషల్ మీడియా వేదికగా కోరుకున్నారు. బీజేపీంటీడీపీంజనసేన కూటమిగా పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. పొత్తులో భాగంగా పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం పవన్ కళ్యాణ్ కి కేటాయించారు. అక్కడ వైసీపీ అభ్యర్థిగా వంగ గీత పోటీ చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ కి మద్దతుగా జబర్దస్త్ కమెడియన్స్, సీరియల్ నటులు రంగంలోకి దిగారు. ఇంటింటికి ప్రచారం చేశారు. చిరంజీవి ఫ్యామిలీ మెంబర్స్ వరుణ్ తేజ్, సాయి ధరమ్ తేజ్, వైష్ణవ్ తేజ్ సైతం ప్రచారం నిర్వహించారు. చిత్ర పరిశ్రమ నుండి పవన్ కళ్యాణ్ కి గట్టి మద్దతు లభిస్తుంది.తమ్ముడు పవన్ కళ్యాణ్ ని గెలిపించాలని చిరంజీవి ఎమోషనల్ వీడియో విడుదల చేసిన సంగతి తెలిసిందే. చిరంజీవి చేతులెత్తి పిఠాపురం ప్రజలకు మొక్కాడు. రామ్ చరణ్ సైతం సోషల్ మీడియా వేదికగా తన మద్దతు తెలియజేశాడు. మెగా ఫ్యామిలీకి చెందిన అల్లు అర్జున్ మాత్రమే పవన్ కళ్యాణ్ కి ఓటు వేయాలని ఏ విధంగా చెప్పలేదు. ఈ విషయంలో కొంత నిరాశలో ఉన్న పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ లో ఆయన జోష్ నింపారు. ఎక్స్ వేదికగా పవన్ కళ్యాణ్ కి అల్లు అర్జున్ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ ఎన్నికల ప్రయాణంలో పవన్ కళ్యాణ్ గారికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రజలకు సేవ చేయాలని మీరు ఎంచుకున్న మార్గం, నన్ను గర్వపడేలా చేస్తుంది. ఒక కుటుంబ సభ్యుడిగా నా మద్దతు మీకు ఎప్పుడూ ఉంటుంది. మీరు అనుకున్న కోరిక నెరవేరాలని కోరుకుంటున్నాను... అని అల్లు అర్జున్ కామెంట్ చేశారు. అల్లు అర్జున్ మద్దతు నేపథ్యంలో ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఆ క్రికెటర్ బయోపిక్‌లో నటించాలని ఉంది !

టాలీవుడ్ టాలెంటెడ్ నటుడు సత్య దేవ్ తాజా గా కృష్ణమ్మ అనే సినిమా లో హీరో గా నటించాడు . వివి గోపాలకృష్ణ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాను టాలీవుడ్ టాప్ డైరెక్టర్ లలో ఒకరు అయినటు వంటి కొరటాల శివ సమర్పిస్తున్నాడు.ఈ మూవీ ఈ రోజు అనగా మే 10 వ తేదీన థియేటర్ లలో విడుదల కానుంది . ఈ సినిమా విడుదల సందర్భంగా సత్యదేవ్ తాజాగా ఓ ఇంటర్వ్యూ లో పాల్గొన్నారు . అందులో భాగంగా ఈయన ఓ క్రికెటర్ బయోపిక్ లో నటించాలని ఉన్నట్లు తెలియజేశాడు . తాజా ఇంటర్వ్యూ లో భాగంగా సత్యదేవ్ మాట్లాడుతూ ... ఇండియన్ క్రికెట్ టీం లో ఎంతో మంది గొప్ప గొప్ప ఆటగాళ్లు ఉన్నారు . అందులో నాకు అంబటి రాయుడు అంటే ఎంతో ఇష్టం. ఆయన కెరియర్ లో చాలా అప్స్ మరియు డౌన్స్ ఉన్నాయి . వాటి అన్నింటిని ఎదుర్కొని ఆయన ఇండియన్ క్రికెట్ టీం లో ఎన్నో అద్భుతమైన మ్యాచులను ఆడే తన ఆట తీరుతో అద్భుతమైన గుర్తింపును సంపాదించుకున్నాడు . ఎన్నో మలుపులు ఎన్నో సస్పెన్స్ లు కలిగిన అంబటి రాయుడు బయోపిక్ లో నటించాలని ఉంది అని తాజాగా సత్యదేవ్ చెప్పుకొచ్చాడు. ఇకపోతే సత్యదేవ్ ఈ మధ్య కాలంలో నటించిన సినిమాలు ఏవి పెద్దగా బాక్స్ ఆఫీస్ దగ్గర ప్రభావాన్ని చూపలేదు. దానితో కృష్ణమ్మ సినిమాపై ఈయన భారీ అంచనాలు పెట్టుకున్నాడు. ఇప్పటి వరకు ఈ సినిమా నుండి చిత్ర బృందం విడుదల చేసిన ప్రచార చిత్రాలు కూడా ప్రేక్షకులను బాగానే ఆకట్టుకున్నాయి. మరి ఈ మూవీ తో సత్య దేవ్ ఏ స్థాయి విజయాన్ని అందుకుంటాడో తెలియాలి అంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv (K), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv (K), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vnteluguddaily@gmail.com, vaasthavanestham.com